

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.06.04.2023

## సాక్షి

### ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

- 'డైట్' కళాశాల చైర్మన్ దాడి రత్నకర్
- ఎస్ఐపై డీఎస్పీకి డీవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు



డీఎస్పీ మళ్ల మహేష్‌కు ఫిర్యాదు అందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ రమేష్

అనకాపల్లిటౌన్: స్థానిక డీవీఎన్ కళాశాలలోకి పట్టణ ఎస్ఐ దివాకర్ ప్రవేశించి విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించారని 'డైట్' కళాశాల చైర్మన్, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ తెలిపారు. స్థానిక చోడవరం బస్టాప్ వద్ద దివంగత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు జరుగుతుండగా పక్కనున్న కాలేజీ పై అంతస్తు నుంచి విద్యార్థులు కేకలు వేయడంతో కళాశాలలోకి ఆ ఎస్ఐ ప్రవేశించారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ అనుమతి తీసుకోకుండా ప్రవేశించడమే కాకుండా రూమ్ వద్ద గందరగోళ పరిస్థితులు సృష్టించారన్నారు. ఎస్ఐపై డీఎస్పీ మళ్ల మహేష్‌కు డీవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ ఫిర్యాదు చేశారు.

Date: 06/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 11
Source : https://epaper.sakshi.com/

## ఈనాడు

epaper.eenadu.net

### 'విద్యార్థులపై దాడి దారుణం'

అనకాపల్లి, న్యూస్‌టుడే: వైకాపా గూండాలు, పోలీసులు కలిసి అనకాపల్లిలో విద్యార్థులపై దాడి చేయడం దారుణమని సీపీఐ (ఎంఎల్ లిబరేషన్) జిల్లా కన్వీనర్ పి.ఎస్.అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఇష్టమైన పార్టీకి జై కొట్టారనే కోపంతో విద్యార్థితోపాటు, అతడి వెంట ఉన్నవారిని చితకబాదటం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. నిజంగా ఆ విద్యార్థి తప్పు చేసి ఉంటే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ఉండాల్సిదన్నారు. అధికారం ఉందని చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం సరికాదన్నారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హుందాగా వ్యవహరించాలని, పదవులు ఎల్లకాలం ఉండవనే విషయాన్ని మంత్రి, ఆయన అనుచరులు గుర్తు పెట్టుకోవాలని అజయ్ కుమార్ హితవు పలికారు.

Date : 06/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# వైకాపాలో విభేదాలు మరోసారి భగ్గు



వేదికపై బాహాబాహీకి తలపడుతున్న అధికార పార్టీ నాయకులు

పాయకరావు పేట వైకాపాలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సభ సాక్షిగా... ఎమ్మెల్యే ఎదురుగానే బాహాబాహీకి దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు. జాతీయ రహదారిపై ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులు బైఠాయించి ఆందోళన దిగడంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సుమారు అరగంటపాటు చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. -న్యూస్‌టుడే, నక్కపల్లి



తోపులాట మొదలవడంతో ఎమ్మెల్యే బాబూరావును పక్కకి తీసుకెళ్తున్న పోలీసులు



నక్కపల్లి పోలీసు స్టేషన్ ఎదుట వీసం మద్దతు దారుల ఆందోళన

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# పేట వైకాపాలో రాజుకున్న మంట

**ఎమ్మెల్యే వర్గీయులపైనా ఎస్సీ, ఎస్టీ కేసు • ఎంపీపీ పట్టు.. రాత్రి వరకూ ఉద్రిక్తత**

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక వర్గీయుల మధ్య జరిగిన బాహాబాహీలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం చేసిన ఫిర్యాదు విషయంలో రాత్రి వరకూ ఉద్రిక్తత కొనసాగింది. తనతో పాటు, ఇద్దరు నాయకులపైనా ఎమ్మెల్యే వెంట వచ్చిన నాయకులు యలమంచిలి తాతబాబు, శీరం నరసింహమూర్తి, కొర్ని రాజారమేష్ దాడికి పాల్పడ్డారని, ఈ క్రమంలో తనని దుర్భషలాడి, చంపుతానని బెదిరించాంటూ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేస్తామంటూ పోలీసులు హామీ ఇచ్చారు. సాయంత్రం వరకూ కేసు నమోదు చేయకపోవడంతో ఎంపీపీకి మద్దతుగా వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి ఆయన మద్దతుదారులు, ప్రజా ప్రతినిధులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. వీరంతా ఆందోళన చేపట్టడంతో ఎఫ్‌ఐఆర్ వేస్తామంటూ పోలీసులు హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు. సమయం గడిచి, చీకటి పడుతున్నా ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన వీసం వర్గీయులు, దళితులు కలిసి పోలీసు స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపైకి చేరుకుని బైఠాయించారు. ఆ మేరకు విశాఖ-విజయవాడ మార్గంలో రాకపోకలను నిలిపేశారు. దీంతో ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. చివరకు ఎంపీపీ ఫిర్యాదు చేసిన ముగ్గురు వ్యక్తులపై 323, 509, 506, 34 సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపి, పత్రాన్ని ఎంపీపీకి అందజేశారు. దీంతో ఆందోళనకారులంతా జాతీయ రహదారిపై ఆందోళన విరమించారు. ఇక్కడ పరిస్థితి తెలుసుకుని నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ సాయంత్రం స్టేషన్‌కు చేరుకున్నారు. సీఐలు నారాయణరావు, అప్పలరాజుతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. నక్కపల్లి, 'పేట' సర్కిళ్ల పరిధిలోని పోలీసులతో పాటు, అదనపు బలగాలను ఇక్కడకు రప్పించారు.



జాతీయ రహదారిపై బైఠాయించిన వీసం మద్దతుదారులు

ఈనాడు
epaper.eenadu.net

## బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలో

# వైకాపా నాయకుల బాహాబాహీ

- ఎమ్మెల్యే సమక్షంలో జగడం
- జాతీయ రహదారిపై వ్యతిరేక వర్గీయుల ఆందోళన

నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో అధికార వైకాపాలో విభేదాలు మరోసారి బయటపడ్డాయి. నక్కపల్లి మండలానికి చెందిన అధికార పార్టీలోని అనుకూల, వ్యతిరేక వర్గాలవారు ఎమ్మెల్యే సమక్షంలోనే బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేదికపై బుధవారం బాహాబాహీకి దిగారు. నక్కపల్లి ఎస్సీ కాలనీలో బుధవారం తలపెట్టిన ఈ వేడుకలకు స్థానిక ఎస్సీ యువత పలు పార్టీల నాయకులను ఆహ్వానించింది. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తన అనుచరులతో కలిసి విగ్రహానికి నివాళులు అర్పించి వేదికపైకి వెళ్లారు. తరవాత మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నివాళులు అర్పించారు. వీసం రామకృష్ణను వేదికపైకి నాయకులను ఆహ్వానిస్తుండగా, ఈ సమయంలో ఎమ్మెల్యే వర్గీయుడు వేదికపైకి వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం పిలుస్తుండగా, మధ్యలో ఎలా వస్తారంటూ వీసం ప్రశ్నించారు. దీంతో మాటామాటా పెరిగింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేకలు వేసుకుంటూ ఎమ్మెల్యే సమక్షంలోనే కలబడ్డారు. వేదికపై ఉన్న కుర్చీలు, బల్లల మధ్యన వీరంతా పడిపోయారు. వీసం రామకృష్ణ, పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, స్థానిక యువకుడు ప్రసాద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సభా ప్రాంగణం అరుపులు, కేకలతో దద్దరిల్లిపోయింది. పోలీసులు, భద్రతా సిబ్బంది ఎమ్మెల్యే బాబూరావును దగ్గరుండి ఆయన వాహనం వద్దకు చేర్చారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వీసం మద్దతుదారులు జాతీయ రహదారిపైకి చేరుకుని, తమపై దాడికి దిగినవారిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ వాహన రాకపోకలను అడ్డుకున్నారు. సుమారు అరగంట పాటు ఆందోళన సాగడంతో తుని వెళ్లే మార్గంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఎస్సై శిరీష సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. తర్వాత ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఉప ఎంపీపీ వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మద్దతుదారులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని స్టేషన్ ఎదుట బైఠాయించారు. అకారణంగా తమపై దాడికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి ఆందోళన విరమించారు.



ఎమ్మెల్యే సమక్షంలో నక్కపల్లిలో వ్యతిరేక, అనుకూల వర్గాల నాయకుల వాగ్వాదం

### పోలీసులకు ఫిర్యాదు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వర్గీయులపై అధికార పార్టీ ఎంపీపీ రత్నం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వేడుకల్లో పాల్గొనడానికి తాను, వీసం రామకృష్ణ వచ్చామని, వేదికపైకి ఏ ఆహ్వానం లేకుండా వచ్చిన యలమంచిలి తాతారావు, శీరం నరసింహమూర్తి, కొర్ని రాజారమేష్ వచ్చారన్నారు. దళిత మహిళ అయిన తనతోపాటు వీసం రామకృష్ణ, పొడగట్ల పాపారావును తోసేసి కొట్టారని... అంతేకాకుండా నానా దుర్భాషలాడారని పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోకపోతే మరోమారు స్టేషన్ వద్దకు వస్తామంటూ వీసం మద్దతుదారులంతా హెచ్చరికలు చేశారు.

ఈనాడు
epaper.eenadu.net

# విద్యార్థులపై పోలీసు వీరంగం

- 'జై జనసేన' అనడంతో ఎస్సై ఆగ్రహం
- కళాశాలలోకి వెళ్లి విద్యార్థులపై దురుసు ప్రవర్తన



విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తున్న అనకాపల్లి పట్టణ ఎస్సై దివాకర్ (సీసీ టీవీ చిత్రం)

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** మంత్రి పాల్గొన్న కార్యక్రమంలో 'జై జనసేన' అని నినదించినందుకు విద్యార్థులపై పోలీసు ప్రతాపం చూపించారు. విద్యార్థులను నోటికొచ్చినట్లు తిడుతూ అందరూ చూస్తుండగా కళాశాల నుంచి బయటకు చొక్కా పట్టుకుని లాక్కొచ్చారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు మొర పెట్టుకుంటున్నా వినేదే లేదంటూ, మంత్రిని మెప్పించడమే ధ్యేయంగా వీరంగం సృష్టించారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ఎదురుగా బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ రవి తదితరులంతా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమయంలో కళాశాల మేడమీద నుంచి ఓ విద్యార్థి 'జై జనసేన' అంటూ నినాదాలు చేశాడు. మంత్రితోపాటు అంతా ఒక్కసారిగా అటువైపు చూశారు. అక్కడే విధుల్లో ఉన్న అనకాపల్లి పట్టణ ఎస్సై దివాకర్ పరుగున కళాశాల మేడమీదకు వెళ్లారు. ఆయన వెంట మరో ముగ్గురు వైకాపా నాయకులు సైతం వెళ్లారు. 'జై జనసేన అన్నది ఎవర్రా' అంటూ ఎస్సై ఓ డిగ్రీ విద్యార్థి చొక్కా పట్టుకున్నారు. మరో ముగ్గురు విద్యార్థులను సైతం కిందకు లాక్కొచ్చారు. మేడపై నుంచి దిగాక ఉన్నతాధికారులు వారించడంతో ఎస్సై వారిని విడిచిపెట్టారు. విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కళాశాలకు చేరుకుని డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు, సీఐ దాడి మోహనరావుతో మాట్లాడారు.

## ఆ హక్కు ఎవరిచ్చారు?

రాజకీయాలకు అతీతంగా తాము కళాశాల నిర్వహిస్తున్నామని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ఛైర్మన్, వైకాపా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ తెలిపారు. విద్యార్థి తప్పు చేశాడని భావిస్తే కళాశాల యాజమాన్యానికి చెబితే చర్యలు తీసుకుంటామని.. కళాశాలలో విద్యార్థులపై దౌర్జన్యం చేసే హక్కు ఎస్సైకి ఎవరిచ్చారని ప్రశ్నించారు. తమ కుటుంబ సభ్యులమంతా వైకాపాలోనే ఉన్నామని, తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఏదో మాట్లాడితే తాము బాధ్యత వహించలేమన్నారు. జరిగిన సంఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పారు. ఎస్సై దివాకర్‌ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, అధ్యాపకులు డీఎస్పీ మళ్ల మహేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాలతోనే ఎస్సై విద్యార్థులపై దురుసుగా వ్యవహరించారని జనసేన నేత పరుచూరి భాస్కరరావు విలేకరులతో మాట్లాడుతూ ఆరోపించారు. ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం, జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టి నివేదికను ఎస్పీకి పంపుతామని అనకాపల్లి డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు తెలిపారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# అమర్ X దాడి!

## అనకాపల్లిలో మరోసారి బయటపడిన విభేదాలు

అనకాపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి వైసీపీలో వర్గ విభేదాలు మరోసారి బహిర్గత మయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వర్గానికి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు వర్గానికి గత కొంత కాలంగా పొసగడం లేదు. గత నెలలో కొత్త అమావాస్య ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన మంత్రి అమర్‌కు, ఆలయ అధికారులు ప్రొటోకాల్ పాటించలేదన్న కారణంగా ఇద్దరు ఉద్యోగులపై బదిలీ వేటు పడిన విషయం తెలిసిందే. ఇందుకు ఆలయ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న దాడి వీరభద్రరావు వర్గీయులే కారణమని మంత్రి అమర్ అనుచరులు ఆరోపిస్తున్నారు. అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య ప్రచ్ఛన్నపోరు సాగుతున్నది.

అనకాపల్లి పట్టణంలో నెహ్రూచౌక్ నుంచి కూత వేటు దూరంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు చెందిన డీవీఎన్ డిగ్రీ కళాశాల వుంది. ఇక్కడ రోడ్డు డివైడర్‌పై గతంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి కావడంతో మంత్రి అమర్‌నాథ్, జిల్లా కలెక్టర్, జేసీ కల్యాణకుమారి, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ప్రసంగాన్ని



ఎస్ఐ దివాకర్‌పై డీఎస్పీ మళ్ల మహేశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న డీవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేశ్

- జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మంత్రి అమర్ ప్రసంగం
- ఇదే సమయంలో పక్కనే ఉన్న డీవీఎన్ కళాశాలలో నుంచి 'జై జనసేన' అంటూ ఓ విద్యార్థి నినాదం
- ప్రసంగం ఆపి.. అరిచిందో ఎవరో చూడాలని ఎస్ఐ దివాకర్‌ను ఆదేశించిన మంత్రి
- వెంటనే కాలేజీలోకి దూసుకెళ్లిన ఎస్ఐ, వైసీపీ నాయకులు
- విద్యార్థుల పట్ల దురుసు ప్రవర్తన
- ఒకరి చొక్కా పట్టుకుని మెట్ల వరకు ఈడ్చుకొచ్చిన వైనం
- ప్రిన్సిపాల్, సిబ్బంది తీవ్ర అభ్యంతరం
- ఎస్ఐ దివాకర్‌ను సస్పెండ్ చేయాలని దాడి రత్నాకర్ డిమాండ్
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన కళాశాల ప్రిన్సిపాల్

ప్రారంభించారు. సమీపంలో వున్న డీవీఎన్ కళాశాల మేడ మీద నుంచి ఒక విద్యార్థి 'జై జనసేన' అంటూ బిగ్గరగా నినాదం చేశాడు. అది మంత్రికి వినపడడంతో ఆయన ప్రసంగాన్ని ఆపారు. అక్కడే విధుల్లో ఉన్న ఎస్ఐ దివాకర్‌ను పిలిచి, అరిచింది ఎవరో చూడమని ఆదేశించారు. వెంటనే ఎస్ఐతోపాటు కొంతమంది వైసీపీ నాయకులు కళాశాలలో రెండో అంతస్తుకు వెళ్లారు. పలువురు విద్యార్థులపట్ల దురుసుగా ప్రవర్తించారు. ఒక విద్యార్థి చొక్కా కాలర్ పట్టుకుని మెట్ల వరకు ఈడ్చుకు వచ్చారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో విద్యార్థిని విడిచిపెట్టి ఎస్ఐ అక్కడి నుంచి



విద్యార్థిని నెట్టివేస్తున్న ఎస్ఐ దివాకర్

వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఆయన తనయులు రత్నాకర్, జయవీర్ కొద్దిసేపట్లోనే కళాశాలకు చేరుకున్నారు. జరిగిన సంఘటన ఆరా తీశారు. అనంతరం రత్నాకర్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా కళాశాలలోకి ప్రవేశించడమే కాకుండా విద్యార్థులపట్ల దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐ దివాకర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

### ఎస్ఐ అతిగా ప్రవర్తించారా?

డీవీఎన్ కళాశాల విద్యార్థులపట్ల ఎస్ఐ ప్రవర్తించిన తీరు సరిగా లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మంత్రి అమర్ ప్రసంగిస్తున్న సమయంలో కళాశాలలో నుంచి ఒక విద్యార్థి జై జనసేన అని చేసిన నినాదాన్ని పోలకులు, పోలీసులు ఇంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం వుందా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ కళాశాల దాడి వీరభద్రరావుకు చెందినది కావడం, మంత్రి అమర్ వర్గీయులకు, వీరభద్రరావు వర్గీయులకు మధ్య కొంతకాలం నుంచి ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతుండడంతో తాజా సంఘటనకు ప్రాధాన్యం ఏర్పడింది. మంత్రి ఆదేశాల మేరకు ఎస్ఐ దివాకర్ ... మిగతా 8వ పేజీలో

ABN ఆంధ్రజ్యోతి

# అమర్ X దాడి!

... 5వ పేజీ తరువాయి

కళాశాలలోకి వెళ్లి ప్రిన్సిపాల్‌తో మాట్లాడి, సదరు విద్యార్థిని ప్రిన్సిపాల్ వద్దకు పిలిపించి మందలిస్తే సరిపోయేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది.

## ఎస్‌ఐ దివాకర్‌పై డీఎస్పీకి ఫిర్యాదు

**అనకాపల్లిటౌన్, ఏప్రిల్ 5:** విద్యా సంస్థలోకి అనుమతి లేకుండా ప్రవేశించి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసిన పట్టణ పోలీసు స్టేషన్ ఎస్‌ఐ దివాకర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేశ్ అనకాపల్లి ఇన్‌చార్జి డీఎస్పీ మళ్ల మహేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ దివాకర్ కాలేజీలోకి వచ్చి కొంతమంది విద్యార్థులను కొడుతూ, ఒకరిని కాలరు పట్టుకుని ఈడ్చుకొని వెళ్లారని, ఎందుకిలా చేస్తున్నారని తనతోపాటు సిబ్బంది ప్రశ్నించగా, సరైన సమాధానం చెప్పకుండా అవసరమైతే మిమ్మల్ని కూడా స్టేషన్‌కు తీసుకువెళ్లాల్సి వస్తుందని  బె దిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఒక దశలో తనను కూడా ఎస్‌ఐ పక్కకు నెట్టేశారని ప్రిన్సిపాల్ ఆరోపించారు. ఈ ఘటనపై  సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి



విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఎస్‌ఐ దివాకర్

# అనకాపల్లిలో ఖాకీ దాష్టీకం

- విద్యార్థుల పట్ల ఎస్‌ఐ దురుసు ప్రవర్తన
- మంత్రి అమర్నాథ్ ప్రసంగిస్తుండగా జై జనసేన నినాదం
- అమాత్యుడి ఆదేశాలతో కళాశాలలోకి ఎస్‌ఐ
- ఆయన వెనుకే వైసీపీ నాయకులు
- విద్యార్థి కాలర్ పట్టుకున్న పోలీసు అధికారి
- ఆయన్ను సస్పెండ్ చేయాలని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ డిమాండ్

అనకాపల్లి, అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశాలతో పోలీసులు ఓ కాలేజీ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం అనకాపల్లి ఉడ్‌పేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా, సమీపంలోని డీవీఎన్ కళాశాల (వైసీపీకి చెందిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు చెందినది) బాల్కనీ నుంచి కొందరు విద్యార్థులు వినసాగారు. ఆ సమయంలో ఒక విద్యార్థి 'జై జనసేన' అని నినదించారు. అది మంత్రి చెవిన పడడంతో ఆయన ప్రసంగాన్ని ఆపి అక్కడే ఉన్న ఎస్‌ఐ దివాకర్‌ను పిలిచి ఎవరో చూడండని చెప్పారు. దీంతో ఎస్‌ఐ కాలేజీలోకి వెళ్లారు. ఆయన వెంట కొందరు వైసీపీ నాయకులు కూడా ప్రవేశించారు. ఎస్‌ఐ నేరుగా మూడో అంతస్థులోకి వెళ్లి అక్కడున్న నలుగురు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి, ఒక విద్యార్థి కాలర్ పట్టుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కళాశాలలోకి ఎస్‌ఐ ప్రవేశించిన విషయం తెలుసుకున్న దాడి వీరభద్రరావు, ఆయన తనయులు రత్నాకర్, జయవీర్ హుటాహుటిన కళాశాలకు చేరుకున్నారు. ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం కాలేజీ చైర్మన్, వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు దాడి రత్నాకర్ మీడియాతో మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థులపై అమానుషంగా దాడి చేసిన పట్టణ ఎస్‌ఐ దివాకర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎవరో జై జనసేన అంటే..ఏకంగా కళాశాలలోకి వచ్చి ఎటువంటి విచారణ లేకుండా విద్యార్థులపై ఎస్‌ఐ దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అలా అన్న విద్యార్థి ఎవరో గుర్తించి మందలించాలే తప్ప కొట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్ అడ్డుకోబోతే ఆయన్ను కూడా నెట్టివేశారని.పోలీసులు సోదరభావంతో మెలగకుండా ఈ విధంగా వ్యవహరించడం విచారకరమని చెప్పారు. అనకాపల్లి చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి సంఘటన చూడలేదని అన్నారు. ఎస్‌ఐతో పాటు మరికొంతమంది ప్రైవేటు వ్యక్తులు కూడా కాలేజీలోకి వచ్చి హడావుడి చేశారని, వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

Date: 06/04/2023, Edition: Visakhapatnam, Page: 3
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# పేట వైసీపీలో భగ్గుమన్న వర్గపోరు

## ఎమ్మెల్యే బాబూరావు సమక్షంలోనే రెండు వర్గాల వారు బాహాబాహీ

- పరస్పరం తోపులాట... ఇద్దరికి స్వల్పగాయాలు
- ఎమ్మెల్యే అనుచరుల తీరును నిరసిస్తూ హైవేపై స్థానికులు బైఠాయింపు
- పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమణ.. స్టేషన్ వద్ద ధర్నా
- సీఐల సూచనతో ముగ్గురు నాయకులపై పోలీసులకు ఫిర్యాదు



వేదికపై ఘర్షణపడుతున్న ఇరువర్గాల నాయకులు... ఎమ్మెల్యే బాబూరావును కిందకు తీసుకువస్తున్న గన్‌మన్, అనుచరులు

నక్కపల్లి, ఏప్రిల్ 5: పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీలో నివురుగప్పిన నిప్పులా వున్న వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సమక్షంలోనే బాహాబాహీకి దిగారు. దీంతో వేదికపై వున్న ఎమ్మెల్యే బాబూరావును ఆయన వర్గీయులు, పోలీసులు అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు. తరువాత ఎమ్మెల్యే వర్గీయులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వర్గీయులు తీవ్రస్థాయిలో ఘర్షణపడి పరస్పరం తోసుకున్నారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాల వారిని పంపించేశారు. కాగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు తాము ఆహ్వానించనప్పటికీ ఎమ్మెల్యే వెనుక వుండే కొందరు నాయకులు వచ్చి గొడవ పెట్టుకుని తమను అవమానించారంటూ వీసం రామకృష్ణ వర్గీయులు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

నక్కపల్లి ఎస్సీ కాలనీలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాబూరావు, ఆయన వర్గీయులు వచ్చారు. ఆయనతోపాటు అప్పటికే అక్కడ వున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు తదితరులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీసం రామకృష్ణ వేదికపైకి వెళ్లి ఎమ్మెల్యేను, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులను ఆహ్వానిస్తున్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే వర్గీయుడైన నక్కపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి యలమంచిలి తాతబాబు నేరుగా వేదికపైకి వెళ్లారు. దీంతో తీవ్రంగా స్పందించిన రామకృష్ణ, "నేను ప్రొటోకాల్ ప్రకారం ఒక్కొక్కరిని పిలుస్తున్నాను కదా, నీ పేరు ఇంకా పిలవకుండానే వేదికపైకి ఎందుకు వచ్చావు?" అని ప్రశ్నించారు. "నన్ను ప్రశ్నించడానికి నువ్వెవరు?" అంటూ తాతబాబు సమాధానం ఇవ్వడంతో ఇరువర్గాల వారు గొడవ పడి తోసుకున్నారు. ఘర్షణ ముదురుతుండడంతో వేదికపై వున్న ఎమ్మెల్యే బాబూరావును పోలీసులు, ఆయన వర్గీయులు బయటకు ... మిగతా 8వ పేజీలో



హైవేపై బైఠాయించి ఆందోళన చేస్తున్న వీసం వర్గీయులు

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# 'పేట వైసీపీలో భగ్గుమన్న వర్గపోరు

... 5వ పేజీ తరువాయి

తీసుకొచ్చారు. తరువాత ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ఈక్రమంలో వీసం వర్గీయులైన పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు కిందపడిపోవడంతో స్వల్పగాయాలయ్యాయి. నక్కపల్లి,ఎస్.రాయవరం ఎస్‌ఐలు శిరీష, ప్రసాదరావు చేరుకుని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించేశారు.



వీసం రామకృష్ణ, రాజా రమేశ్ మధ్య వాగ్వాదం

## హైవేపై ఆందోళన

జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వర్గీయులు కావాలనే గొడవ పెట్టుకుని తమను అవమానించారంటూ ఎస్సీ కాలనీ వాసులతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, వైసీపీ నాయకులు అల్లాడ కొండ, ఎల్లేటి సత్యనారాయణ, వీసం శ్రీను, వీసం రాజు, బంగారాజు తదితరులు హైవేపై బైఠాయించి ఆందోళనకు దిగారు. వీసం రామకృష్ణపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో హైవేపై ట్రాఫిక్ స్తంభించింది. సుమారు 20 నిమిషాలపాటు ఎస్‌ఐలు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ధర్నా చేపట్టారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని సీఐలు వి.నారాయణరావు, అప్పలరాజు చెప్పడంతో ఆందోళన విరమించి ఫిర్యాదుచేశారు. ఎమ్మెల్యే బాబూరావు వెంట వచ్చిన యలమంచిలి తాతబాబు, శీరం నరసింహమూర్తి, కొర్ని రాజా రమేశ్.. తమపై దాడికి ప్రయత్నించారని, దళిత ఎంపీపీ అయిన తనను దుర్భాషలాడి అవమానపర్చారని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT),
Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## ఎఫ్ఐఆర్ కోసం ఐదు గంటల పాటు ఆందోళన

**నక్కపల్లి, ఏప్రిల్ 5:** నక్కపల్లిలో ఎమ్మెల్యే బాబూరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వర్గీయుల మధ్య బుధవారం జరిగిన సంఘటనకు సంబంధించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సాయంత్రం నుంచి రాత్రి వరకూ వీసం వర్గీయులు ఆందోళన చేపట్టారు. మధ్యాహ్నం తనపై దాడి చేసి, దుర్భాషలాడి, అవమానపర్చారంటూ ముగ్గురు వైసీపీ నాయకులపై ఎంపీపీ ఏసుగుపల్లి రత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోవడంతో మరలా నాలుగు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. దీంతో ఎట్టకేలకు ముగ్గురు వైసీపీ నాయకులు యలమంచిలి తాతబాబు, శీరం నరసింహమూర్తి, కొర్ని రాజా రమేశ్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ కాపీని ఎంపీపీకి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేసిన వీసం వర్గీయులు

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

## చోరీ కేసు ముమ్మర దర్యాప్తు

**బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 5:** మండలంలోని కోమళ్లపూడిలో చోరీ కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన పాము రాము ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు చోరీ అయిన విషయం విదితమే. బుధవారం కోమళ్లపూడికి చేరుకున్న క్లూస్ టీమ్ ఇంట్లో కీలక ఆధారాలు సేకరించారు. ఇంటి కుటుంబ సభ్యుల వేలిముద్రలు కాకుండా ఇతరుల వేలుముద్రలను పాతనేరస్తుల వేలిముద్రలతో పోల్చి చూస్తామని జిల్లా క్లూస్ టీమ్ ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. గ్రామంలోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పోలీసులు డౌన్‌లోడ్ చేశారు. అనకాపల్లి క్రైమ్ బ్రాంచ్ పోలీసు అధికారులు ఘటనా స్థలంలో క్షణంగా తనిఖీ చేశారు. బాధితుడు రాము దినచర్య తెలిసిన వారే దోపిడీకి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## మూడు ట్రాక్టర్లు సీజ్

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం కాలువ గట్టు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామని గ్రామీణ ఎస్సై సన్నిబాబు తెలిపారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకొని తహసీల్దార్‌కు అప్పగించామని తెలిపారు. ఇటువంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

Date : 06/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# కార్యకర్తల పనితీరు తెలుసుకునేందుకు టెక్నాలజీ వినియోగం

▸▸ ఐటీడీపీ అధ్యక్షుడు చింతకాయల విజయ్

విశాఖపట్నం, ఏప్రిల్ 5, (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే కార్యకర్తల కృషిని అధినేత స్వయంగా తెలుసుకునే విధంగా టెక్నాలజీని అమలు చేస్తున్నామని ఐటీడీపీ అధ్యక్షుడు చింతకాయల విజయ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన టీడీపీ జోన్-1 సమీక్షా సమావేశంలో టెలిగ్రామ్ చాట్ యాప్‌పై మాట్లాడుతూ రాష్ట్రంలో 47 వేల బూత్‌ల పరిధిలో 1840 క్లస్టర్‌లను, 8,680 యూనిట్లకు ఇన్‌చార్జులను నియమించామన్నారు. ప్రతి క్లస్టర్ ఇన్‌చార్జికి ఒక కోడ్ కేటాయించామని, తన పరిధిలో ఆ వ్యక్తి వివిధ కార్యక్రమాలు, వీడియోలు, క్లిప్పింగ్‌లను టెలిగ్రాం పాట్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దీని వల్ల ఆయా వ్యక్తుల పని తీరును నేరుగా అధినేత చంద్రబాబు సమీక్షిస్తారని పేర్కొన్నారు. అలాగే జోన్ 1 ఆర్‌టీఎస్ కో-ఆర్డినేటర్ విమలారాణి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం పరిధిలో మండలాలతో పాటు 50 యూనిట్లు, ప్రతి క్లస్టర్ ఉంటాయని, వీరిందరినీ వాట్సాప్ గ్రూప్‌లో చేర్చామన్నారు. ఆయా క్లస్టర్‌లు, యూనిట్‌ల పరిధిలో చేస్తున్న కార్యక్రమాల వివరాలను పోస్టు చేయవచ్చన్నారు. అధిష్ఠానం నుంచి వచ్చే సమాచారం ఈ గ్రూప్‌లో తాము పోస్టు చేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాల విభాగం ప్రతినిధి సౌజన్య మాట్లాడుతూ నియోజకవర్గం వారీగా కుటుంబ సారథుల నియామకం వేగవంతం చేయాలన్నారు. ప్రతి 30 కుటుంబాలు లేదా 100 మంది ఓటర్లకు కుటుంబ సారథి ఉంటారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్ పక్కాగా జరగాలన్నారు. నకిలీ ఓటర్లు, వలస ఓటర్లు, చనిపోయిన ఓటర్ల తొలగింపు అత్యంత ప్రధానమైనదన్నారు. జోన్ 1లో ఇంకా ఓటర్ల వెరిఫికేషన్ మందకొడిగా సాగుతుందని, దానిని మరింత వేగవంతం చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న చింతకాయల విజయ్

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# 'జనసేన అంటే అమర్‌కు ఎందుకంత భయం?'

**కొత్తూరు, ఏప్రిల్ 5 :** జనసేన పార్టీ పేరు విన్నా, పార్టీ నినాదం విన్నా మంత్రి అమర్‌నాథ్ ఎందుకు భయపడుతున్నారో తెలియడం లేదని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి అనకాపల్లిలోని నెహ్రూచౌక్ సమీపంలో గల ఉడ్‌పేట మెయిన్‌రోడ్డు వద్దకు వస్తే పక్కనే ఉన్న కళాశాలలో ఉన్న కొంత మంది విద్యార్థులు జై జనసేన అని నినాదాలు చేసినందుకు కలెక్టర్, జేసీ స్థాయి అధికారుల సమక్షంలోనే మంత్రి అమర్ పోలీసులను ఉసిగొల్పడం దారుణమన్నారు. విద్యార్థులపై దాడి చేసిన ఎస్‌ఐ దివాకర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఐ తీరుపై జిల్లా ఎస్పీ గౌతమిశాలికి ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# దాడికి పాల్పడ్డ వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నక్కపల్లి : దళిత సామాజిక వర్గానికి చెందిన తనపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ నక్కపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నంతోపాటు పలువురు దళితులు బుధవారం నక్కపల్లిలో ఆందోళనకు దిగారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎంపీపీ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి ఎస్సీ కాలనీలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు వీసం రామకృష్ణ సభావేదిక పైకి ముఖ్యులందరినీ ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానిస్తుండగా, ఈలోగా సారిపల్లిపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి తాతబాబు, శీరం నర్సింహమూర్తి, ఎస్.రాయవరం మండలం గుర్రాజుపేటకు చెందిన కొర్ని రాజారమేష్ వేదికపైకి రావడంతో అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. దీంతో వారు



పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న దళితులు

తమతో ఘర్షణకు దిగా రని, తనపై దాడికి పాల్పడడంతో తాను కింద పడి పోయానని ఎంపీపీ ఫిర్యాదులో పేర్కొన్నారు. దళిత మహిళ అయిన తనపై దౌర్జన్యం చేయడం దారుణమని, ఆ ముగ్గురిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమెకు మద్దతుగా పలువురు నాయకులు ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు పోలీసులు ముగ్గురు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ బాధితురాలికి అందజేశారు. దీంతో ఆమె ఆందోళన విరమించారు.

Date: 06/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net



సమీక్ష సమావేశానికి వచ్చిన ఉత్తరాంధ్ర జిల్లాల నేతలు, కార్యకర్తలు

# మీ త్యాగం పార్టీ మరవదు!







ప్రసంగిస్తున్న తెదేపా అధినేత చంద్రబాబునాయుడు. వేదికపై ఉత్తరాంధ్ర జిల్లాల నేతలు, ప్రజాప్రతినిధులు





Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net



అనకాపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళి అర్పించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ రవి, జేసీ కల్పనాకుమారి, ఎంపీపీ సూరిబాబు తదితరులు

# భావితరాలకు స్ఫూర్తి జగ్జీవన్‌రామ్

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** బాబూ జగ్జీవన్‌రామ్ భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చోడవరం రోడ్డులోని ఆయన విగ్రహానికి కలెక్టర్ రవి, సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారితో కలిసి మంత్రి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా, రక్షణశాఖ మంత్రిగా పనిచేసిన జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చూపిన మార్గం ప్రజలకు ఆచరణీయమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ వెంకటరమణ ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**దేవరాపల్లి, న్యూస్‌టుడే:** అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరు సాగించిన బాబూ జగ్జీవన్‌రామ్ కృషి మరువ లేనిదని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తారువ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, సీఐ తాతారావు, ఎస్ఐ డి.నాగేంద్రతో పాటు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దేవరాపల్లి అంబేడ్కర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో దళిత నాయకులు కాటపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తదితరులు

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# మహా యజ్ఞంలా 'మా నమ్మకం నువ్వే జగన్'

- రేపటి నుంచి 20వ తేదీ వరకు భారీ కార్యక్రమానికి శ్రీకారం
- ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించడమే లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



విలేకరులతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

**దేవరాపల్లి:** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో అందించిన సంక్షేమ కార్యక్రమాలు, చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ వెళ్లి వివరించడమే 'జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అనేది ప్రజల నినాదమని, ఈ నెల 7 నుంచి 20 వరకు 14 రోజుల పాటు మహాయజ్ఞంలా నిర్వహించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. బాధ్యతగా సేవలందించి, ప్రజల జీవితాల్లో అనుహ్య మార్పును తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు.పార్టీ అజెండా రూపకల్పన నుంచి పార్టీ విధి విధానాలు, సంక్షేమ పథకాల అమలు తీరు, మెరుగైన పాలన అందిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలంతా గుర్తించారని చెప్పారు. పార్టీ నాయకులు జనంలోకి వెళ్లినప్పుడు, గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ఇంటింటికీ తిరిగినప్పుడు, వలంటీర్లు క్షేత్ర స్థాయి నుంచి తీసుకొచ్చిన సర్వేల ద్వారా సమాజంలో 80 నుంచి 90 శాతం గుణాత్మకమైన మార్పు కనిపిస్తున్నట్టు నిరూపితమైందన్నారు. సీఎం జగన్‌పై తాము పెట్టుకున్న నమ్మకాన్ని రెండింతలు నిలబెట్టుకున్నారని, అందుకే తాము నమ్ముతున్నామని ప్రజలు చెబుతున్నారన్నారు. మా భవిష్యత్ జగన్‌మోహన్‌రెడ్డిలో కనిపిస్తోందని బలంగా ప్రజల మాటల్లో వినిపిస్తోందని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తెలిపారు. జగనన్న సైన్యం ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలను గుర్తిస్తారని ఆయన చెప్పారు. అందుకు అనుగుణంగా పార్టీ అజెండాను రూపొందిస్తారన్నారు. గ్రామాల్లో ఇంటింటినీ సందర్శించే సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు జేసీఎస్ మండల ఇన్‌చార్జులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సర్పంచ్‌లు నాగిరెడ్డి శరారినాయుడు, గూడెపు రాము, ఉర్రూకుల అప్పారావు, కాటిపాం పెదనాయుడు తదితరులు పాల్గొన్నారు.

Date: 06/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# కొత్తపట్నం, వాడనర్సాపురానికి నేవీ ప్యాకేజీ

- ఆందోళన విరమించిన ఆ రెండు గ్రామాలు
- ధర్నాను కొనసాగించనున్న కొప్పుగొండుపాలెం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : నేవీ మెయిన్ గేటు వద్ద నేవీ నిర్వాసితుల ఆందోళన నుంచి వాడనర్సాపురం, కొత్తపట్నం గ్రామాల ప్రజలు బుధవారం విరమించుకున్నారు. ఈ రెండు గ్రామాలకు జీవనభృతి వర్తిస్తుందని ప్రకటన రావడంతో వారు తమ ఆందోళనను విరమించారు. అయితే కొప్పుగొండుపాలెం గ్రామానికి జీవన భృతి వర్తించకపోవడంతో వారు మాత్రం ధర్నా కొనసాగించేందుకు నిర్ణయించారు. బుధవారం ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు(కన్నబాబు) ధర్నా శిబిరాన్ని సందర్శించారు. చివరి దాకా వాడనర్సాపురం, కొత్తపట్నం, కొప్పుగొండుపాలెం మూడు గ్రామాలకు జీవనభృతి ప్యాకేజీ వర్తించాలని ప్రయత్నం చేశామని, అయితే కేంద్ర రక్షణశాఖ అధికారులు వాడనర్సాపురం, కొత్తపట్నం గ్రామాలకే ప్యాకేజీని నెలకు రూ.13 వేలు చొప్పున 10 నెలలు ఇచ్చేందుకు అంగీకరించారని తెలిపారు. గతంలో ఈ మూడు గ్రామాలకు ప్యాకేజీ ఇచ్చారని, దీన్ని అర్థం చేసుకుని కొప్పుగొండుపాలెం గ్రామస్తుల్ని ఆందోళన విరమించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

Date: 06/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు

## చంద్రబాబు విమర్శలపై మంత్రి అమర్‌నాథ్ మండిపాటు



సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల పాటు పనిచేసిన చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాంతానికి వెన్నుపోటు పొడిచి.. ఇప్పుడు వెన్న పూయడానికి విశాఖకు వచ్చారా అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నిలదీశారు. పరిపాలన రాజధానిని అడ్డుకుంటున్న ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. బుధవారం విశాఖ సర్క్యూట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీని పులివెందులలో ఓడిస్తానంటున్న చంద్రబాబుకు అంత దమ్ముంటే కుప్పంలో రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. ఏ పార్టీతో పొత్తు లేకుండా 175 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అని నిలదీశారు. ఐదేళ్లలో అమరావతి పేరుతో ప్రజలకు భ్రమలు కల్పించి ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి రైతుల నుంచి భూములు లాక్కున్న చంద్రబాబు అదే రీతిలో విశాఖలో కూడా హుద్‌హుద్ పేరిట రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ భూములు దోచుకున్నారన్నారు.

### ముందస్తుపై తొందరెందుకు?

ముందస్తు ఎన్నికలు ఉండవని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిసార్లు చెప్పినా.. చంద్రబాబు ముందస్తుపై ఎందుకంత వెంపర్లాడుతున్నారని అమర్‌నాథ్ నిలదీశారు. 2024 ఎన్నికల్లో టీడీపీ పూర్తిగా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. దత్తపుత్రుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని ఢిల్లీకి పంపించి సరికొత్త డ్రామాకు చంద్రబాబు తెరలేపాడన్నారు. ఢిల్లీకి వెళ్లినా బీజేపీ పెద్దలు, ప్రధాని మోదీ పట్టించుకోలేదని కుంటిసాకులు చెప్పి బీజేపీతో బంధాన్ని తెంచుకుని టీడీపీతో బంధాన్ని పెంచుకునేందుకు పవన్ కల్యాణ్ సరికొత్త డ్రామా ఆడుతున్నారన్నారు.

Date: 06/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 12
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# విపక్షాల మాట నమ్మొద్దు : అమర్



కశింకోటలో డా.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

మంత్రి ఆవిష్కరించారు. పంచాయతీ పరిధిలోని మార్కెట్ యార్డులో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి మంత్రి భూమిపూజ చేశారు. ఎంపీపీ కలగా లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, సర్పంచులు మంత్రి జయ రజని, కలగా గున్నయ్యనాయుడు, వైకాపా నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ధర్నా విరమించిన మత్స్యకారులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: నావికా స్థావరం ప్రాజెక్టులో ఉపాధి కోల్పోయామని జీవనభృతి అందివ్వాలని ప్రధాన ద్వారం వద్ద 156 రోజులుగా ఆందోళన చేపట్టిన మత్స్యకారులు బుధవారం ధర్నా విరమించారు. ఎమ్మెల్యే యూవీ రమణమూర్తి రాజు (కన్నబాబు) సమక్షంలో మత్స్యకారులు ధర్నాను విరమించి ఇళ్లకు వెళ్లిపోయారు.

### కొప్పుగొండుపాలెం వాసుల కొనసాగింపు

కాగా మత్స్యకారులతో పాటు ధర్నాకు దిగిన కొప్పుగొండుపాలెం నిర్వాసితులు తమకు జీవనోపాధి ప్యాకేజీ ఇవ్వకపోవడం అన్యాయమంటూ ఆందోళన కొనసాగిస్తున్నారు. పలు దఫాలుగా జరిపిన చర్చల్లో తమకు జీవనోపాధి ప్యాకేజీ ఇస్తామన్న అధికారులు ఇప్పుడు మత్స్యకారులకు తప్ప తమకు ఇచ్చేది లేదని చెప్పారని కొప్పుగొండుపాలెం సర్పంచి బద్ధి హరిబాబు, కొందరు పెద్దలు వాపోయారు. అధికారులు స్పందించి తమకు జీవనోపాధి ప్యాకేజీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. మత్స్యకారులు ధర్నా విరమించడంతో నావికాస్థావరం ప్రాజెక్టులో యథావిధిగా పనులు కొనసాగుతాయని అందరు భావించారు. అయితే మత్స్యకారులు ఆందోళన విరమించినా కొప్పుగొండుపాలెం నిర్వాసితులు కొనసాగిస్తుండడంతో నేవీ లోపలకు రాకపోకలు సాగని దుస్థితి ఏర్పడింది.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# నిర్వాసితుల పొట్టకొట్టడం సరికాదు



సెజ్‌లో రసూల్ డెకర్ పరిశ్రమ ఎదుట కలాశీల ఆందోళన

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్‌లో రసూల్ డెకర్ పరిశ్రమ యాజమాన్యం నిర్వాసితుల పొట్ట కొట్టేందుకు దుర్మార్గపు చర్యలకు దిగిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మండిపడ్డారు. పరిశ్రమకు వచ్చే కర్రను అన్‌లోడు చేసేందుకు, ఫ్లైవుడ్‌ను లోడ్ చేసేందుకు వాహనాన్ని బట్టి రూ.500, రూ.300 కలాశీలకు ఇచ్చేవారన్నారు. ఎమ్మెల్యే రమణమూర్తి రాజు (కన్నబాబు) యాజమాన్యానికి చెప్పడంతో కొద్ది రోజులుగా ఈ డబ్బులు ఇవ్వకుండా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం తీరును నిరసిస్తూ కలాసీలు బుధవారం నుంచి ఆందోళనకు దిగారు. సెజ్‌లో భూములు కోల్పోయిన తమను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నిర్వాసితులకు 75శాతం ఉద్యోగ అవకాశాలు అంటూ చట్టం చేసిన అమలు కావడం లేదని మండిపడ్డారు. తుమ్మల రాజు, వరహాల నాయుడు, గొర్లె నాగేష్, గొర్లె సత్తిబాబు, గుర్రం సూరిబాబు, చినఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# పాలనపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత: ప్రగడ

అచ్యుతాపురం, ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులను వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం నుంచి తరిమేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎలమంచిలి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. విశాఖలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించే సమావేశానికి నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు. అచ్యుతాపురం తెదేపా కార్యాలయం నుంచి కార్లు, బస్సుల్లో తెదేపా నాయకులు తరలివెళ్లారు. ఈ ర్యాలీని జెండాఊపి ప్రారంభించిన ప్రగడ వైకాపా పాలనతో అన్నివర్గాలు విసిగిపోయారన్నారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డ్రీమ్స్ నాయుడు, శ్రీనివాసరావు, మేరుగు బాపునాయుడు, పొన్నమళ్ల కొండబాబు పాల్గొన్నారు. ఎలమంచిలిలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ సీనియర్ నాయకులు కె.విజయబాబు మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు సమావేశం తెదేపా శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోందన్నారు. ఆడారి ఆదిమూర్తి, గొర్లె నానాజీ, కాండ్రకోట చిరంజీవి తరలి వెళ్లారు.



జెండాఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రగడ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విశాఖలో బుధవారం జరిగిన జోన్-1 తెదేపా సమావేశానికి పాయకరావుపేట నుంచి నాయకులు తరలివెళ్లారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో వీరంతా ఉదయం బయలుదేరారు. పి.విలియంకేరీ, బి.కాశీవిశ్వనాథ్, రాంబాబు, కె.వెంకటేశ్వరరావు, రమాకుమారి, అప్పారావు పాల్గొన్నారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## మాజీ ఎమ్మెల్యే రాజుకు చంద్రబాబు పరామర్శ

చోడవరం, న్యూస్‌టుడే: అస్వస్థతతో ఇంట్లో ఉన్న చోడవరం మాజీ ఎమ్మెల్యే కలిదిండి సూర్య నాగ సన్యాసిరాజును తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు బుధవారం రాత్రి ఫోన్‌లో పరామర్శించారు. విశాఖలో బుధవారం నిర్వహించిన ఉత్తరాంధ్ర సదస్సుకు చంద్రబాబు హాజరుకాగా అనారోగ్యంతో రాజు హాజరుకాలేదు. రాజు రాలేదేమిని తెదేపా నేతలను అడిగితే ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో చంద్రబాబు ఫోన్‌లో రాజును పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించి కాస్త విశ్రాంత తీసుకోండని చెప్పారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంతో పాటు ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు శ్రమించారు. దీంతో అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం విశాఖలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి ఆదివారం డిశ్చార్జై చోడవరంలోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## నది ఆవల ఇళ్ల స్థలాలు ఇవ్వండి

చోడవరం, రేలుగుంట, న్యూస్‌టుడే: మా ఊరు నుంచి పొలాలకు వెళ్లాలంటే పెద్దేరు అడ్డంగా పారుతోంది. మీరు గతంలో వంతెన నిర్మిస్తామన్నారు. ఇప్పటికీ కట్టలేదు. నది ఆవల ఉన్న బంజరులో పాకలు నిర్మించుకునేందుకైనా స్థలాలు ఇవ్వండని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని చాకిపల్లి, రామజోగిపాలెం మహిళలు కోరారు. బుధవారం సాయంత్రం చాకిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ దృష్టికి ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రధానంగా పెద్దేరుపై వంతెన అంశాన్ని ప్రస్తావించారు. ఈ లోగా నది ఆవల ఉన్న స్థలాలు రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దారు తిరుమలబాబును ఆదేశించారు. టీసీ కాలనీకి రహదారి నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక వెంకట సత్యారావు, నాయకులు పోతల ప్రసాదు, బైన ఈశ్వరరావు, గంటా కృష్ణ అధికారులు పాల్గొన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి పార్టీపరంగా నిర్వహించే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే ధర్మశ్రీ వెల్లడించారు. ఎస్.కొత్తూరులో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలతో మమేకమై గతప్రభుత్వాలకూ జగన్ ప్రభుత్వానికీ తేడాలను వివరించడంతో పాటు ప్రజలకు నేరుగా అందించే ఫలాలను వివరించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, నాయకులు యర్రంశెట్టి రాజారావు, పోతల శ్రీనివాసరావు, ఉలబాల రాము, శెట్టి వెంకటరాజారావు, సంధ్య, పోతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


చాకిపల్లిలో ప్రజలతో చర్చిస్తున్న విప్ ధర్మశ్రీ

## ప్రతి ఇంటికీ వెళ్లాలి: ఎమ్మెల్యే

నర్సీపట్నం అర్బన్: న్యూస్‌టుడే: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం ప్రతి ఇంటికీ చేరవేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ సూచించారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఏడో తేదీ నుంచి గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటివద్దా కనీసం ఇరవై నిమిషాలు గడపాలి. గత ప్రభుత్వం- వైకాపా ప్రభుత్వం పనితీరు వివరించాలి. అయిదు ప్రశ్నలకు వారి నుంచి సమాధానాలు రాబట్టాలి. కరపత్రాలు అందజేయాలి. వారు అంగీకరిస్తే గోడపై స్టిక్కర్లు అతికించాలని సూచించారు. వారి ఫోన్ ద్వారా పార్టీ సూచించిన నెంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని పెదబొడ్డేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన సేవలను కొనియాడారు. పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, దళిత విభాగం నాయకుడు ఆరుగొల్లు రాజబాబు, వైస్‌ఛైర్మన్ నర్సింహమూర్తి, మాజీ వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, ఎంపీపీలు రుత్తల సత్యనారాయణ, సుర్ల రాజేశ్వరి, జడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.


గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గణేష్ తదితరులు

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, జిల్లా కబడ్డీ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. టిక్కలిపాలెంలో దుర్గమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా రెండు రోజులుగా నిర్వహించిన పోటీల్లో మంగళవారం రాత్రితో ముగిశాయి. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో టిక్కలిపాలెం ప్రథమ, విజయనగరం, యానాం జట్లు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. జిల్లా కబడ్డీ పోటీల్లో అనకాపల్లి ఎస్‌వైసీ జట్టు ప్రథమ, సబ్బవరం జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు విజేతలకు అతిథులు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొంప వెంకటరమణ, సర్పంచి గొంప సత్యవతమ్మ, పైల వెంకట రమణ, పంచాడ శ్రీనివాసరావు, గండి రవికుమార్, సబ్బవరపు నాయుడు, కె.వెంటరమణ, దొగ్గ చిన్నయ్య, మిడతాడ మహాలక్ష్మినాయుడు, కోటాన అప్పారావు, బాదిరెడి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తదితరులు

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

# సాక్షి

# భయ్యనపల్లిలో అగ్ని ప్రమాదం

- రెండు కుటుంబాలు నిరాశ్రయం
- రూ.ఐదు లక్షల మేర ఆస్తి నష్టం

గంగవరం : మండలంలోని భయ్యనపల్లి గిరిజన గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో తాటాకుల ఇల్లు దగ్ధమై రెండు నిరుపేద కుటుంబాలు కట్టు బట్టలతో నిరాశ్రయులుగా మిగిలాయి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కోమటి సూర్యం, కోమటి ప్రసన్నల కుటుంబాలు సర్వం కోల్పోయి, కట్టు బట్టలతో వీధిన పడ్డారు. రాత్రి 11 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో ఈ ప్రమాదాన్ని అదుపు చేయలేకపోయామని గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సమాచారంతో సర్పంచ్ బూరుకట్ల పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, బలుమూరి సత్యనారాయణ(దొర), సంజీవరావు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. బుధవారం ఉదయం రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫయాజ్‌భాషా(జిలానీ), వీఆర్వో రాజేశ్వరి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ఆర్‌ఐ జిలానీ మాట్లాడుతూ ఈ ప్రమాదం వల్ల సుమారుగా రూ.ఐదు లక్షల మేర ఆస్తి నష్టం అయిందన్నారు. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ఆర్‌ఐ తెలిపారు. రేషన్, ఆధార్, బ్యాంక్ పాసు పుస్తకాలు వంటివి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. జనుప బీరువాలు, వంటసామాగ్రి, మూడు కాటాల జీడిమామిడి పిక్కలు, నాలుగు బస్తాలు బియ్యం, రూ.లక్ష నగదు, విలువైన బంగారు ఆభరణాలు, రేషన్, ఆధార్, విలువైన పత్రాలు దగ్ధం కావడంతో సర్వం కోల్పోయామని బాధితులు రోధించారు. బాధిత కుటుంబాలకు రెవెన్యూ శాఖ పరంగా తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం, వంటనూనె, కంది పప్పు సరుకులను సర్పంచ్ బూరుకట్ల పార్వతి, వార్డు సభ్యులు రేగం బేబీ, ఆర్‌ఐ జిలానీ, పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, బలుమూరి సత్యనారాయణ, సంజీవిరావు, బుద్రే శ్రీను, లక్షణరావు, అచ్చియ్య బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాద విషయాన్ని ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి ఫోనులో వారు వివరించగా బాధిత కుటుంబాలకు సాయం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

భయ్యనపల్లి అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని స్థానిక ఎస్‌ఐ సిహెచ్.చినబాబు పరామర్శించి 50 కేజీల బియ్యం, కాయగూరలు పోలీసు శాఖ తరఫున అందచేశారు.



భయ్యనపల్లి అగ్ని ప్రమాద వివరాలు సేకరిస్తున్న ఎంఆర్‌ఐ జిలానీ



అగ్ని బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పార్వతి, స్థానిక నాయకులు

Date: 06/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 10
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## అన్న ఇంటికి నిప్పు పెట్టిన తమ్ముడి అరెస్టు

రావికమతం, న్యూస్‌టుడే: గుడ్డిపలో ఆస్తి వివాదాలతో అన్న రాజాన బాబూరావు ఇంటిని తగల బెట్టేందుకు యత్నించిన తమ్ముడు రాజాన వెంకటేశ్వరరావును బుధవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్.ఐ ఉమామహేశ్వరరావు చెప్పారు. ఎస్ఐ కథనం ప్రకారం.. అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూమి, ఆస్తి వివాదాలు నడుస్తున్నాయి. ఈనేపథ్యంలో గత నెల 30న బాబూరావు తన భార్యతో కలిసి పొలానికి వెళ్లగా వెంకటేశ్వరరావు ఆ ఇంట్లోకి చొరబడి వెంట తెచ్చిన పెట్రోల్‌ను సోఫాసెట్టు, గదు ల్లోనూ చల్లి నిప్పు పెట్టాడు. ఇంటిపైనా పెట్రోల్ చల్లి తగలబెట్టేందుకు యత్నించగా స్థానికులు రావడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో బాబూరావు కుమార్తె మట్టా సత్యవతి, మనుమరాలుకు మంటల సెగలు తగిలి చేతులు కాలాయి. ఈ ఘటనపై సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని, తమ్ముడు వెంకటేశ్వరరావును బుధవారం అరెస్టు చేసి చోడవరం కోర్టుకు తరలించినట్లు ఎస్.ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు.

Date : 06/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN ఆంధ్రజ్యోతి

## తుమ్మపాలలో చోరీ


వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్

తుమ్మపాల, ఏప్రిల్ 5: అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీ శివారు ఆర్ అండ్ బీ బంగ్లా రోడ్డులోని ఓ ఇంట్లో బుధవారం చోరీ జరిగింది. ఏడు తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.70 వేల నగదు అపహరణకు గురైంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్ అండ్ బీ బంగ్లా రోడ్డులో లోకనాథం రఘుబాబు భార్య, ఇద్దరు కుమార్తెలతో నివాసముంటున్నారు. మంగళవారం సాయంత్రం కొత్తవలసలోని బంధువుల ఇంటికి కుటుంబంతో వెళ్లారు. తిరిగి బుధవారం సాయంత్రం ఇంటికి చేరుకుని తలుపు తాళాలు తీద్దామనుకునేసరికి తాళం పగులగొట్టి ఉండడంతో పాటు లోపల బీరువా పగులగొట్టి అందులో ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించిన పోలీసులకు ఆయన సమాచారమిచ్చారు. దీంతో క్లూస్ ఎస్ఐ నరసింగరావు, ఫింగర్‌ప్రింట్స్ ఎస్ఐ వై.త్రివేణి ఆధ్వర్యంలో బృందం చేరుకుని ఆధారాలు సేకరించాయి. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Date: 06/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# 9న హనుమాన్ శోభాయాత్ర



**శోభాయాత్ర కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ**

**అనకాపల్లిటౌన్:** పట్టణంలో ఈ నెల 9న హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు హిందూ బంధువుల శోభాయాత్ర కమిటీ సభ్యుడు, హిమశేఖర్ విద్యాసంస్థల అధినేత కొణతాల జనార్ధన్ తెలిపారు. సుంకరమెట్ట జంక్షన్ సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి మండలంలో కొత్తూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఆ రోజు మధ్యాహ్నం 3గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని, సుమారు 7వేల మంది భక్తులు పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం శోభాయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బంకుపల్లి సత్యనారాయణ, సభ్యులు డి.డి.నాయుడు, కరణం నూకునాయుడు, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

Date: 06/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# నేటి నుంచి బీజేపీ ఆవిర్భావ దిన వేడుకలు

**అనకాపల్లిటౌన్:** బీజేపీ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 14వ తేదీ వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీజేపీ సైనిక్ సెల్ కో–కన్వీనర్ ఆగ్గాల హనుమంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

Date: 06/04/2023, Edition: Anakapalle
(Anakapalle District), Page: 11
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net



బెన్నవోలులో కొండను తవ్వి నిర్మాణానికి అనువుగా..

# మాకొద్దు బాబోయ్.. జగనన్న ఇల్లు

చోడవరం, న్యూస్‌టుడే

**నడింపల్లి వీరయ్య, కన్నంపాలెం స్వగ్రామం. సొంత ఇల్లు లేదు. భార్య రత్నం పేరున జగనన్న ఇళ్ల స్థలం మంజూరైనా తనకు వద్దంటూ అధికారులకు మంజూరైన ఇంటి పత్రం ఇచ్చేశాడు. వీరయ్యే కాదు కన్నంపాలెంలో మరో 51 మంది మాకొద్దు జగనన్న కాలనీ స్థలాలు అంటూ అధికారులకు ఇంటి స్థల ధ్రువపత్రాలు తిరిగి ఇచ్చేశారు. రావికమతం మండలంలోని కవగుంట, చినకుమందానిపేటలోనూ ఇదే పరిస్థితి.**

ఓ పక్క ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించకపోతే పట్టా రద్దు చేసి మరొకరికి కేటాయిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా లబ్ధిదారులు ఖాతరు చేయడం లేదు. చోడవరం మండలం కన్నంపాలెం-టి.జగన్నాథపురం కూడలిలో 52 మందికి స్థలాలు కేటాయించారు. రహదారి పక్కన అభివృద్ధి చెందే ప్రాంతం ఇది. అయినా అక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపడం లేదు. కన్నంపాలెంలో నిరుపేదలైన స్థలాలిచ్చిన ప్రాంతానికి ఈశాన్యంలో కొండ ఉందని లబ్ధిదారులు స్థలాలకు చెందిన పత్రాలను వెనక్కి ఇచ్చేశారు. ఇదే పరిస్థితి రావికమతం మండలం కవగుంట పంచాయతీ బుడ్డిబందలోనూ నెలకొంది. ఇక్కడ 27 మందికి పట్టాలిచ్చారు. పట్టాలిచ్చిన ప్రాంతానికి తాము వెళ్లమంటూ భీష్మించుకున్నారు.



నడింపల్లి వీరయ్య

★ ఇప్పటివరకు 555 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. రూ. 2 కోట్ల వరకు చెల్లింపులు చేశాం. మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయి. 21 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదు. కన్నంపాలెం, బుడ్డిబంద, చినకుముందానిపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇబ్బందులను అధికారులకు నివేదించాం. జన్నవరం లేఅవుట్‌కు బదులు సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకుంటున్నారు.

– రమణమూర్తి, రామచంద్రరావు, ఏఈఈ

★ చోడవరం మండలం జన్నవరంలో 33 మందికి కొండ పోరంబోకు స్థలంలో పట్టాలిచ్చారు. ఒక్కరూ అక్కడ ఇళ్లు నిర్మించేందుకు ముందుకు రాలేదు. దీంతో ఎవరి సొంత స్థలంలో వారే ఇళ్లు నిర్మించుకున్నారు. ఆ స్థలం నిరుపయోగమైంది. బెన్నవోలులో కొండ దిగువన 23 మందికి స్థలాలు ఇచ్చారు. మూడేన్నరేళ్లయినా లబ్ధిదారులు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. కొండ గుట్టలను చదును చేసి బోరు వేయడంతో ఇద్దరు పనులు ప్రారంభిచేందుకు ముందుకొచ్చారు. ఈ కాలనీకి వెళ్లేందుకు దారి లేదు. చినకుముందాని పేటలో కాలనీ స్థలం ఊరికి దూరమంటూ 22 మంది లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. అర్జాపురం, చిలకవాని పాలెంలో కాలనీ పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. చోడవరం పట్టణంలో సింహాద్రిపురంనకు వెళ్లే దారిలో పంప్‌హౌస్ వద్ద 232 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇక్కడ కూడా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు పెద్దగా ముందుకు రాలేదు. ఇక్కడ కాకుండా మరెక్కడైనా స్థలం ఇస్తే వెళ్తామని చెబుతున్నారు.



epaper.eenadu.net

# బోర్డులు మాయం.. కబ్జా ఖాయం

## మారేడిపూడిలో తెగించిన ఆక్రమణదారులు



హెచ్చరిక బోర్డు తొలగించి పునాది స్థలంలో కప్పిన మట్టి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

మారేడిపూడిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడంపై రెవెన్యూ అధికారులు శీతకన్ను వేశారు. ఫలితంగా ఆక్రమణదారులు తమకు అడ్డేమీ లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలు చట్టవిరుద్ధమంటూ రెవెన్యూ పెట్టిన హెచ్చరిక బోర్డులు పీకి పక్కన పారేసి మళ్లీ యథావిధిగా తమ పని కానిచ్చేస్తున్నారు.

మారేడిపూడి గ్రామంలోని సర్వే నంబరు 357లో వందల ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ కొండపోరంబోకు స్థలంపై ఆక్రమణదారుల కన్నుపడింది. ఇప్పటికే 60 ఎకరాలకు పైగా కబ్జాకు గురైంది. గత ఫిబ్రవరి నెలలో ఆక్రమణదారులు ఈ సర్వే నంబరులో ఉన్న కొండపోరంబోకు స్థలాలను చదును చేసి పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపట్టడంతో కలెక్టర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తహసీల్దార్ గంగాధర్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల రంగంలోకి దిగిన ఆర్.ఐ. రమేశ్ స్థలాలు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న వారి వివరాలు సేకరించారు. అందరితో పనులు ఆపించారు. ఆ స్థలాల్లో రెవెన్యూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. సర్కారు భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని మైక్ ప్రచారం చేశారు. కొద్దిరోజులు పాటు స్తబ్దుగా ఉన్న ఆక్రమణదారులు మళ్లీ బరితెగించారు. ఆక్రమిత స్థలాల్లో రెవెన్యూ హెచ్చరిక బోర్డులను రాత్రికి రాత్రి పీకేసి మాయం చేసేశారు. మళ్లీ పునాదుల్లో మట్టి కప్పేసి దొంగ పట్టాలతో దర్జాగా అమ్మేస్తున్నారు. ఇదే సర్వే నంబరులో టైలర్స్ కాలనీ సమీపంలో రహదారిని ఆనుకొని కొంత స్థలాన్ని కబ్జా చేసి దుకాణ సముదాయం నిర్మిస్తున్నారు. రెవెన్యూ అధికారులు సైతం ఏమి చేయలేక చేతులు ఎత్తేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఆటో ప్రచారాలు నిర్వహించినా ఆక్రమణదారులు ఏ మాత్రం లెక్క చేయడం లేదు. ఇలాగే వదిలేస్తే మిగిలిన స్థలాలను అమ్మేస్తారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

### అధికారులను అప్రమత్తం చేస్తాం

మారేడిపూడి భూ ఆక్రమణదారుల ఆగడాలపై రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తాం. అక్కడి ఆక్రమణలు పూర్తిగా తొలగించేలా తహసీల్దార్ వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉంది. అధికారులను బృందంగా ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటాం.

– చిన్నికృష్ణ, ఆర్డీఓ

ఈనాడు
epaper.eenadu.net



పరిశ్రమ ఎదుట నిరసన తెలుపుతున్న గుత్తేదారులు, కార్మికులు

## బకాయిలు చెల్లించాలని ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: బకాయి పడిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుత్తేదారులు, కార్మికులు బుధవారం పరవాడ ఫార్మాసిటీలోని సాయి శ్రేయాష్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. కంపెనీ యాజమాన్యం వెంటనే బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాఘవ కన్‌స్ట్రక్షన్, ఎస్ఎస్ఎం ఫాబ్రికేషన్ సంస్థల ప్రతినిధులు రవీంద్రరెడ్డి, రమేశ్ మాట్లాడుతూ గత 6 నెలల క్రితం సాయిశ్రేయాష్ పరిశ్రమలో ఫాబ్రికేషన్, షెల్ట్స్, పెయింటింగ్ తదితర పనులు చేయించామని ఇందుకుగాను అయిన బిల్లులను కంపెనీ యాజమాన్యం తమకు బకాయిపడిందన్నారు. బిల్లులు రాకపోవడంతో కార్మికులకు జీతాలు చెల్లించడానికి నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. బకాయి బిల్లులను కంపెనీ యాజమాన్యం వెంటనే చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో గుత్తేదారులు, కార్మికులు పాల్గొన్నారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## అనధికార పార్కింగ్‌తో అవస్థలు

పరవాడ మండలం ఊటగెడ్డపాలెం నుంచి వాడచీపురుపల్లి వెళ్లే ప్రధాన రహదారిలోని ఎన్టీపీసీ సమీపంలో లారీలను ఇష్టానుసారంగా నిలిపివేయడంతో ఇక్కట్లు తప్పడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనధికార పార్కింగ్ కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడానికి వీలులేక ప్రమాదాల బారిన పడుతున్నామని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి నిత్యం పరిసర గ్రామాలకు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి రహదారి పక్కన అనధికార పార్కింగ్ చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, పరవాడ




Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# బొగ్గుపై భగ్గుమంటున్న ప్రజలు



లంకెలపాలెం పైవంతెనపై పేరుకుపోయిన బొగ్గు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే

నియంత్రణ లేని బొగ్గు లారీలతో పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. లారీలపై పరదాలు కప్పకుండా యథేచ్ఛగా రాకపోకలు సాగించడంతో వేగనియంత్రికలు వద్ద బొగ్గు కింద పడటంతో పాటు గాలికి ఎగిరి వెనకాల వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి లంకెలపాలెం కూడలి నుంచి పరవాడ వెళ్లే మార్గంలో రోడ్డు అంచులు వెంబడి బొగ్గు పేరుకుపోయింది. ఈ మార్గం వెంబడి ఫార్మాసిటీ, పాలవలస, అచ్యుతాపురంలోని కంపెనీలకు నిత్యం వందలాది బొగ్గు లారీలు ప్రయాణిస్తుంటాయి. అయితే పరిమితికి మించి అధికలోడుతో వెళ్లడంతో పాటు టార్పాలిన్లు సరిగా కట్టకపోవడతో బొగ్గు రాలి కింద పడుతోంది. వీటిపై నుంచి వాహనాలు రాకపోకలు సాగించడంతో బొగ్గు నలిగి బూడిదగా మారి గాలికి ఎగురుతోందని రహదారి పక్కనున్న నివాసితులు, ద్విచక్రవాహన చోదకులు చెబుతున్నారు. వీటికి తోడు ఎన్టీపీసీ ఫ్లైయాష్ లారీల నుంచి బూడిద రాలి ఎగరడంతో అవస్థలు రెట్టింపవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిపైన పేరుకుపోయిన బొగ్గును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రహదారి పక్కన బూడిద మేటలు

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI ) PageNo :


**సాక్షి**

# నిఘా కన్ను.. ఉంటేనే దన్ను!

**సీసీ టీవీ కెమెరాలు కోరుకునే వారే ఎక్కువ**

**స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2023 నివేదికలో వెల్లడి**

సాక్షి, హైదరాబాద్: సీసీ టీవీ కెమెరాలు..ఏ మూల ఏం జరిగినా పట్టిచూపే నిఘానేత్రాలు. అందుకే భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాలకు ఆదరణ పెరుగుతోంది. నేర నియంత్రణతో పాటు, నేరాల పరిశోధనలోనూ ఇవే పోలీసులకు అస్త్రాలుగా మారుతున్నాయి. దుకాణాలు, హోటల్స్, ఇతర వ్యాపార ప్రాంతాల్లోనూ యజమానులు ఉద్యోగుల పనితీరును గమనించేందుకు, వినియోగదారుల్లో ఎవరైనా తేడాగా ఉంటే అలాంటి వారిపై నిఘా పెట్టేందుకు సైతం వీటిని వాడుతున్నారు. అలాంటి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో ఎలాంటి అవగాహన ఉంది? సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై పలు వర్గాల్లో ఎలాంటి అభిప్రాయాలున్నాయన్న వివరాలను బీపీఆర్ఎండీ (బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) ఇటీవల స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2023 పేరిట నివేదికను విడుదల చేసింది. బీదల బస్తీల మొదలు సంపన్న వర్గాల నివాస ప్రాంతాల వరకు అన్ని ప్రాంతాల వారు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు జై కొట్టారు.




Date: 06/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 4
Source : https://epaper.sakshi.com/

**వార్త**

# డిజిపిపై ఎంఎల్ఎ రఘునందన్ రావు వ్యాఖ్యలను ఖండించిన ఐపిఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్ఎ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గౌరవమైన ఎంఎల్ఎ పదవిలో వున్న రఘునందన్ రావు డిజిపి అంజనీ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆమె తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునేది పోలీసులేనని ఆమె గుర్తు చేశారు. పోలీసులు చట్టం ప్రకారం తమ విధులను నిర్వరిస్తారని, ఎవరికో ఒకరికి అనుకూలంగా ఎన్నడూ వ్యవహరించరని డిఐజి సుమతి గుర్తు చేశారు. డిజిపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్ఎ రఘునందన్ రావుపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఐపిఎస్ అధికారుల సంఘం లేఖ రాసింది.

**పోలీసు అధికారుల సంఘం ఖండన:** ఇదిలావుండగా డిజిపి అంజనీ కుమార్‌పై బిజెపి ఎంఎల్ఎ రఘునందన్ రావు అభ్యంతకరంగా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బాధ్యతాయుతమైన ఎంఎల్ఎ పదవిలో వున్న వ్యక్తి అంతే బాధ్యతగా వుండాలని, ఇతరులపై ముఖ్యంగా 24 గంటలు ప్రజల రక్షణకోసం పనిచేసే పోలీసులపై ఇష్టానుసారం మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు.

Date: 06/04/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 13
Source : https://epaper.vaartha.com/

సాక్షి

# కేజిన్నర బంగారం దోపిడీ

- మహిళపై దాడిచేసి అపహరించుకుపోయిన దుండగులు
- జ్యువెలరీ షాపు నుంచి ఇంటికి తీసుకెళ్తుండగా ఘటన

గుడిపాల (చిత్తూరు జిల్లా): జనం చూస్తుండగానే ఓ మహిళపై దాడిచేసి.. బ్యాగ్‌లో ఉన్న కేజిన్నర బంగారాన్ని దుండగులు దోచుకెళ్లిన ఘటన చిత్తూరు జిల్లా గుడిపాల మండలం వసంతాపురంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వసంతాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ఉష దంపతులు గుడిపాలలో జ్యువెలరీ దుకాణం నడుపుతున్నారు. వీరు ప్రతిరోజూ ఇంటి నుంచి బంగారాన్ని తీసుకుని దుకాణానికి తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. మిగిలిన ఆభరణాలను రాత్రివేళ ఇంటికి తీసుకొచ్చి జాగ్రత్త చేస్తుంటారు. బుధవారం రాత్రి 7:30 గంటలకు దుకాణం నుంచి కారులో బంగారు ఆభరణాలు తీసుకుని ఇంటికి వచ్చారు. ఇంటివద్ద వెనుక వైపున భర్త కారు పార్కింగ్ చేస్తుండగా.. ఉష బంగారు ఆభరణాలున్న బ్యాగ్ పట్టుకుని నిలబడింది. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఉషపై దాడి చేశారు. ఆమె చేతిలో ఉన్న బంగారం బ్యాగ్‌ను గుంజుకుని పారిపోయారు. దీనిని గమనించిన భర్త, స్థానికులు ఆమె వద్దకు చేరుకోగా.. అప్పటికే దుండగులు పరారయ్యారు. నిందితులు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో గల ద్విచక్ర వాహనంపై వచ్చారని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాసమూర్తి, సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. నిందితుల్ని వీలైనంత త్వరగా పట్టుకుంటామని డీఎస్పీ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. సీసీ కెమెరాల సాయంతో నిందితుల జాడను గుర్తించేందుకు చర్యలు చేపట్టామని, తమిళనాడు సరిహద్దులో వాహన తనిఖీ చేపట్టామని చెప్పారు.



బంగారం దోపిడీ కావడంతో విలపిస్తున్న ఉష

Date: 06/04/2023, Edition: Visakhapatnam (Visakhapatnam Main), Page: 12
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# చోరీకి యత్నించిన పాత నేరస్థుడు అరెస్టు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: గత నెల 31న చోరీకి ప్రయత్నించి విఫలమైన కేసులో విజయనగరం జిల్లా జామి మండలానికి చెందిన కె.మధును రెండో పట్టణ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించారు. రెండో పట్టణ ఎస్సై షేక్ శంకర్ బుధవారం వివరాలు వెల్లడించారు. గత నెల 31న దాసన్నపేట బజార్‌లోని ఎస్బీఐ బ్రాంచిలో సీసీ కెమెరాలు ధ్వంసం చేసి..లాకర్‌ను తెరవడానికి ప్రయత్నించి నిందితుడు విఫలమయ్యారు. దీనిపై బ్యాంక్ ప్రబంధకుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వేలిముద్రల ఆధారంగా పాత నేరస్థుడు కె.మధు చోరీకి ప్రయత్నించాడని నిఘా పెట్టారు. కొత్తవలసలో ఏటీఎం చోరీ యత్నం, పెందుర్తి పోలీసుస్టేషన్ పరిధిలో మూడు కేసులు, విశాఖలో మరో కేసు ఆయనపై ఉన్నాయని, బుధవారం అదుపులోకి తీసుకొని నిందితుడ్ని విచారించగా నేరం అంగీకరించడంతో రిమాండుకు తరలించినట్లు ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.

# International police op busts dark web market

**London:** International law enforcement agencies have seized a sprawling dark web marketplace popular with cybercriminals, Britain's National Crime Agency (NCA) said on Wednesday, in a multinational crackdown dubbed 'Operation Cookie Monster'.

A banner plastered across Genesis Market's site late on Tuesday said domains belonging to the organisation had been seized by the FBI. Logos of other European, Canadian, and Australian police organisations were also emblazoned across the site, along with that of cybersecurity firm Qintel.

The NCA estimated that the service hosted about 80 million credentials and digital fingerprints stolen from over two million people. It said 17 countries were involved in the operation, led by the FBI and Dutch National Police and had resulted in 120 arrests, over 200 searches and almost 100 pieces of "preventative activity".

Genesis was specialised in the sale of digital products, especially "browser fingerprints" harvested from computers infected with malicious software, said Louise Ferrett, an analyst. Because those fingerprints often include credentials, cookies, internet protocol addresses and other details, they can be used to bypass anti-fraud solutions such as multi-factor authentication or device fingerprinting, she said.

The site had been active since 2018. The NCA said Genesis had operated by selling credentials from $0.7 to hundreds of dollars depending on the stolen data available. REUTERS

ఈనాడు
epaper.eenadu.net

## సామాజిక మాధ్యమాల్లో
# రాజకీయ విమర్శలూ నేరమేనా?




- ప్రతిపక్షాల భావప్రకటన స్వేచ్ఛపై నిషేధమా?
- వారిని అరెస్టు చేసి, వేధిస్తారా?
- రాష్ట్రంలో పోలీసుల తీరుపై విమర్శల వెల్లువ

ఈనాడు - అమరావతి

➤ 'నాయకుడు కార్యకర్తకు అండగా ఉండాలి. జీవనోపాధి మీద కొట్టకూడదు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. మా నాయకుడు మేలు చేయకపోగా.. ఉన్న ఉద్యోగంలో నుంచి తీసేయించి ద్రోహం చేశాడు' అని అధికార పార్టీ అభిమాని ఒకరు సామాజిక మాధ్యమాల్లో ఆవేదన వ్యక్తం చేశారు. **అది మహా నేరమట.**

➤ 'చంద్రగిరి నియోజకవర్గంలో నీకే దిక్కు లేదు. నీ బిడ్డకు ఎక్కడిది రా తమ్ముడూ' అంటూ ప్రతిపక్ష కార్యకర్త ఓ ఎమ్మెల్యేను ఉద్దేశించి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. **అదీ శిక్షార్హమట.**

➤ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే.. ఆ వ్యక్తి గోప్యతకు భంగం కలిగించే సమాచారాన్ని కూడా పోలీసులు బయట పెట్టొచ్చట..

రాష్ట్ర పోలీసులు చెబుతున్న సరికొత్త భాష్యాలివి. ప్రభుత్వాన్ని, వైకాపా నాయకుల్ని ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా, అభిప్రాయాలు వ్యక్తం చేసినా వారి పట్ల పోలీసులు ఎలా వ్యవహరిస్తున్నారో చెప్పేందుకు ఈ ఉదంతాలు తాజా తార్కాణాలు మాత్రమే. సామాజిక మాధ్యమాల్లో అధికార పార్టీ వారిపైన చిన్న రాజకీయ విమర్శ చేసినా సహించేది లేదన్నట్లుగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. విచారణ పేరిట ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకుల్ని వేధిస్తున్నారు. అంటే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నాయకుల భావప్రకటన స్వేచ్ఛ, వాక్‌స్వాతంత్ర్యంపై ప్రభుత్వం, పోలీసులు ఏమైనా నిషేధం విధించారా? సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారే లక్ష్యంగా కొన్నాళ్ల కిందట వరకూ సీఐడీ అధికారులు పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసేవారు. అరెస్టు చేసి, విచారణ పేరిట వేధించేవారు. (మిగతా 2లో)

### 45 నెలల్లో వందల మందిపై కేసులు

వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక మాధ్యమ కార్యకర్తలు, తటస్థులు, పాత్రికేయులు ఇలా ఎవరైనా సరే ప్రభుత్వానికి వ్యతిరేకంగా చిన్న పోస్టు పెట్టినా వారిపై కేసులు పెట్టి అణచివేస్తున్నారు.. 45 నెలల్లో వందల మందిపై ఇలా కేసులు పెట్టి వేధించారు. వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టినట్లు, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు కేసులు పెడుతున్నారు. ఐటీ చట్టంలోని సెక్షన్లు బనాయిస్తున్నారు. గతంలో రాజద్రోహం సెక్షన్ల కింద కూడా కేసులు పెట్టారు.

ఈనాడు
epaper.eenadu.net

## సామాజిక మాధ్యమాల్లో
# రాజకీయ విమర్శలూ నేరమేనా?

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

### ఇది హక్కులను కాలరాయడం కాదా?

[illegible]

### ప్రతిపక్ష నాయకులపై అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై చర్యలేవీ?

[illegible]

## అర్ధరాత్రి పోలీసులను పంపి బెదిరిస్తున్నారు

- పోలీసుల తీరుపై కాకినాడలో తెదేపా నిరసన

కాకినాడ (మసీదుసెంటర్), న్యూస్‌టుడే: వైకాపా ప్రజావ్యతిరేక విధానాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెడుతున్నారనే సాకు చూపించి తెదేపా కార్యకర్తల ఇళ్లకు అర్ధరాత్రులు పోలీసులను పంపించి భయభ్రాంతు[illegible]



కాకినాడ రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కొండబాబు తదితరులు

[illegible]

### వైకాపాకు ఎదురుతిరిగితే చట్టాలు అండగా నిలబడవా?

[illegible]

### వైకాపా నేతలపై కేసులు ఎత్తేసుకోరా? విమర్శిస్తే మాత్రం కేసులా?

[illegible]

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net







ప్రసంగిస్తున్న అచ్చెన్నాయుడు, బుద్దా వెంకన్న, అయ్యన్నపాత్రుడు

# 160 సీట్లతో తెదేపాకు అధికారం ఖాయం

**◆ జగన్ అంటే నమ్మకం కాదు.. రాష్ట్రానికి పట్టిన దరిద్రం**

**◆ జోన్-1 సమీక్ష సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**ఈనాడు డిజిటల్, విశాఖపట్నం:** 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి అనేకమంది ముఖ్యమంత్రులు పరిపాలించారు. మొదటిసారి ఒక దుర్మార్గుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మనం చేసుకున్న దౌర్భాగ్యం. వైకాపా నాయకులే జగన్‌ను నమ్మడం లేదు. ఇప్పుడు ప్రజల ముందుకు 'నువ్వే మా నమ్మకం జగన్' అని వెళుతున్నారు. 'జగన్ అంటే నమ్మకం కాదు.. జగనే రాష్ట్రానికి పట్టిన దరిద్రం' అని అందరికీ అర్థమయ్యేలా చెప్పాలి' అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెదేపా 160 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటుచేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. విశాఖలో బుధవారం నిర్వహించిన జోన్-1 (ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధి) సదస్సులో ఆయన మాట్లాడారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహంతో పాటు బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. 'తానే 30 ఏళ్లు సీఎంగా ఉంటానని మొన్నటివరకు జగన్ ప్రగల్భాలు పలికారు. ఇప్పుడేమైంది... ఎమ్మెల్యేలను బతిమాలుకుంటున్నారు. ఇదే మన తొలి విజయం. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీ నేతలకు నిద్ర లేకుండా చేశాయి' అని విమర్శించారు.

**ప్రజల పన్నులతో వాలంటీర్లకు జీతాలు..** 'వాలంటీర్లంటే మాకు కోపం లేదు. వారికి జగన్ సొంత సొమ్ము జీతంగా ఇవ్వట్లేదు. మనం పన్నుల రూపంలో కట్టిన డబ్బులనే ఇస్తున్నారు. ఒక పార్టీకి అనుకూలంగా వారెలా పనిచేస్తారో చెప్పాలి. ఎన్నికల ఏడాదిలో పార్టీ తరఫున పనిచేయొద్దని వారిని కోరుతున్నాం. ఇష్టం లేకుండా స్టిక్కరు అతికిస్తే అది వారి మొహానికే పెట్టుకోమనండి' అన్నారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం తప్ప కార్యకర్తలను పట్టించుకోలేదని, అందుకే ఇబ్బందులు వచ్చాయన్నారు. ఈసారి కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబే చెప్పారని గుర్తుచేశారు.



విల్లు ఎక్కుపెట్టి బాణం సంధిస్తున్న అధినేత చంద్రబాబు

**2024లో ఎవరూ ఆపలేరు: బుద్దా వెంకన్న..** 'ఇప్పటి వరకు ఒక చెంపమీద కొడితే రెండో చెంప చూపే గాంధేయవాద పార్టీగా ఉన్నాం. ఇక నుంచి భగత్‌సింగ్ సిద్ధాంతమే. ఒక చెంపపై కొడితే అవతలివాడి రెండు గూబలు గుయ్యిమనేలా కొట్టడమే. 2024లో ఇటు సూరీడు అటు పొడిచినా తెదేపాను ఎవరూ ఆపలేరు' అని పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

**ఓటరు జాబితాలే కీలకం** 'ఎన్నికల్లో ప్రచారం చేస్తే సరిపోదు. మన వాళ్లందరి ఓట్లు ఉన్నాయా, లేదా అనేది నిశితంగా పరిశీలించాలి' అని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు సూచించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో డూప్లికేట్, ఫేక్, సమాచారం లేనివి మొత్తం 17,401 వరకు బోగస్‌గా తేలాయన్నారు. వీటిపై ఆర్డీవోకి ఫిర్యాదుచేశామని, అక్కడ స్పందించకుంటే కేంద్ర ఎన్నికల సంఘం వరకు వెళతామన్నారు. పార్టీపరంగా చేపట్టిన శిక్షణ, ప్రచార కార్యక్రమాల సాంకేతిక అంశాలపై కార్యకర్తలకు ఐటీడీపీ ఇన్‌ఛార్జి చింతకాయల విజయ్ వివరించారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# హోం థియేటర్లో బాంబు పెట్టింది మాజీ ప్రియుడే

ఛత్తీస్‌గఢ్‌లో పెళ్లికి బహుమతిగా వచ్చిన హోం థియేటర్ మ్యూజిక్ సిస్టం పేలి నవవరుడు మృతిచెందిన ఘటనలో సంచలన విషయం బయటపడింది. కొత్తజంటను చంపేందుకు వధువు మాజీ ప్రియుడు ఆ హోం థియేటర్లో బాంబు పెట్టి కానుకగా ఇచ్చినట్లు పోలీసులు కనుగొన్నారు. తనను కాదని మరో వ్యక్తిని పెళ్లి చేసుకుందన్న కోపంతో అతడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేశారు. కబీర్‌దామ్ జిల్లాలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. చమరి గ్రామానికి చెందిన హేమేంద్ర మేరవికి మార్చి 31న పొరుగూరికి చెందిన ఓ యువతితో వివాహమైంది. ఏప్రిల్ 1న జరిగిన పెళ్లి రిసెప్షనులో అతడికి ఓ హోం థియేటర్ కానుకగా వచ్చింది. సోమవారం హేమేంద్ర దాన్ని బయటకు తీసి విద్యుత్ కనెక్షను ఇచ్చాడు. ఆ వెంటనే హోం థియేటర్ పేలిపోయింది. ఈ ఘటనలో హేమేంద్ర మృతిచెందగా.. అతడి అన్న రాజ్‌కుమార్, మరో నలుగురు కుటుంబసభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆటో మెకానిక్ సర్జు వివాహితుడు. గతంలో ఇండోర్ స్టోన్‌క్రషర్ ప్లాంటులో పనిచేసిన అనుభవంతో అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించి బాంబులు తయారుచేయడం నేర్చుకున్నాడు.





పోలీస్ కస్టడీలో నిందితుడు సర్జు.. పేలుడు ధాటికి ధ్వంసమైన ఇల్లు

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH
( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net



విజయ చిహ్నం చూపుతున్న తెదేపా అధినేత చంద్రబాబు

# జగన్‌కు వెన్నులో వణుకు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా గెలుపు ఆరంభం మాత్రమే
- 'వైనాట్ పులివెందుల'
- వచ్చే ఎన్నికల్లో మనదే విజయం
- తెదేపా అధినేత చంద్రబాబు ధీమా
- పనిచేసిన వారికే పదవులంటూ శ్రేణులకు దిశానిర్దేశం

ఈనాడు, విశాఖపట్నం: ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా గెలుపు శాంపిల్ మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెదేపా అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో కేవలం ఇరవై రోజుల ముందు అభ్యర్థిని ప్రకటిస్తే పట్టభద్రులు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. అందుకే వైకాపాకు డేంజర్ బెల్ మోగిందని. జగన్ వెన్నులో వణుకు మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్‌రెడ్డి అన్నట్లు 'వైనాట్ 175' కాదని.. 'వైనాట్ పులివెందుల' అని చంద్రబాబు ప్రకటించారు. ఇదే పులివెందుల నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టి విజయం సాధించామని.. ఆ స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను బలంగా జనంలోకి తీసుకెళ్లాలన్నారు. (మిగతా 2లో)



# జగన్‌కు వెన్నులో వణుకు





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా అధినేత చంద్రబాబు, వేదికపై ఉత్తరాంధ్ర జిల్లాల నేతలు, ప్రజాప్రతినిధులు ★ హాజరైన నేతలు, కార్యకర్తలు

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నంలో బుధవారం నిర్వహించిన జోన్-1 సమీక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో కుటుంబ సాధికార సారథి నియామక ప్రక్రియ, ఓటర్ల జాబితా తనిఖీ, 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గాలు, క్లస్టర్లు, యూనిట్ల వారీగా మొదటి పది స్థానాల్లో నిలిచిన వారిని అభినందించారు. బూత్ స్థాయుల్లో కొత్త సభ్యత్వంపై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఏడుగురు ఓటర్లలో ఒకరు పార్టీ సభ్యత్వం పొందేలా చూడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కుటుంబ సాధికార సారథి నియామకం ద్వారా ప్రతి ఇంటినీ జియోట్యాగ్ చేయనున్నట్లు చెప్పారు.

## జగన్ రాజకీయాలకు అనర్హుడు

'మనిషి ఎప్పుడూ భూమ్మీద నడవాలి. కానీ జగన్ ఆకాశంలో నడిచాడు. పరదాల చాటున నడిచాడు. అడ్డదారుల్లో వెళ్లాడు. తప్పుమీద తప్పు చేస్తున్న జగన్‌కు మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక గుణపాఠం. పార్టీ ఎమ్మెల్యేలను నిన్నటి వరకు బానిసలుగా చూసిన అతడి స్వరం నేడు మారింది. ఇక కోలుకోలేడు. ఓటమిని అంగీకరించే మనస్తత్వం లేని జగన్ రాజకీయాలకు అనర్హుడు. తెలుగుదేశంతో పెట్టుకుంటే చిత్తుచిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖలోనే కోడి కత్తి డ్రామా జరిగింది. దానికి ఇప్పటి వరకు పరిష్కారం దొరకలేదు. ఇప్పుడు కాలు బెణికిందనే డ్రామాకు తెరతీశారు. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించాలి. దానికి ఎందుకు వెళ్లలేదు? అదో పెద్ద నాటకం. ఇటువంటి అవకాశవాద రాజకీయాలు చేస్తే వ్యక్తిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారు'అని చంద్రబాబు అన్నారు.

## ఉత్తరాంధ్రకు ఏం చేశారు?

'నీతినిజాయతీ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. హుద్‌హుద్, తిత్లీ తుపాను సమయాల్లో ఇక్కడే ఉండి ప్రజలంతా కోలుకున్నాక వెళ్లా. గత నాలుగేళ్లలో జగన్ ఈ ప్రాంతానికి ఏం చేశాడో చెప్పగలడా? ఒక్క చిన్న పనైనా చేయని ఈ సీఎంను ప్రజలు ఎలా నమ్ముతారు? అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారు. వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలి. తెదేపా గెలిచి ఉంటే ఇప్పటికే పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయ్యేవి. నాగావళి, వంశధార అనుసంధానం అయ్యేవి. ఉత్తరాంధ్రలో నీటిపారుదల ప్రాజెక్టులపై తెదేపా హయాంలో రూ.1600 కోట్లు ఖర్చు చేస్తే వైకాపా రూ.400 కోట్లయినా ఖర్చు చేయలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి ఆగిపోయింది. భోగాపురం విమానాశ్రయానికి తెదేపా హయాంలో శంకుస్థాపన చేశాం. మళ్లీ మనం అధికారంలోకి రాగానే దాన్ని పూర్తి చేస్తాం. తెదేపా అధికారంలో ఉంటే 2029 నాటికి దేశంలోనే ఏపీ నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచేది' అని చంద్రబాబు చెప్పారు.

## వారందరినీ బోనెక్కిస్తా

'జి-20 సన్నాహక సదస్సుల కోసం విశాఖపట్నంలో చెట్లకు పార్టీ రంగులు వేసిన విషయం విదేశీయులకు తెలిస్తే చీదరించుకునేవారు. రుషికొండను బోడిగుండు చేశారు. తప్పు చేసిన వారందర్నీ ఏడాది లోపు బోనెక్కిస్తా' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖలో రూ. 40 వేల కోట్ల అవినీతి చోటుచేసుకుంది. నాకు తెలిసిన వ్యక్తికి చెందిన ఆస్తిని రాయించుకున్నారని తెలిసి, ఆయనతో మాట్లాడా. మీ తరఫున పోరాడతా అన్నా. కానీ వారు భయపడి వద్దన్నారు. ఇలా తుపాకీ పెట్టి ఎంత మంది నుంచి ఆస్తులు రాయించుకున్నారో? కార్తీకవనం, దసపల్లా, హయగ్రీవ ఆస్తులను కొట్టేశారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే వాటన్నింటినీ బయటకు లాగుతాం. సీఎం జగన్ బంధువు అనిల్‌రెడ్డి విశాఖలో 50 ఎకరాల స్థలాన్ని కొట్టేశారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నా.. నాకు విశాఖలో ఏమీ లేదు. ఎందుకంటే నేను కబ్జా చేయను. ఎవర్నీ చేయనివ్వను. '22ఏ'లో భూములకు పరిష్కారం చూపుతామని వాటినీ కొట్టేస్తున్నారు' అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## మద్యం ముడుపులు తాడేపల్లికి..

'మద్యపాన నిషేధం అన్న వైకాపా ప్రభుత్వం ఇప్పుడు నియంత్రణ అని కొత్తగా చెబుతోంది. బిల్లులు లేకుండా మద్యం ద్వారా వస్తున్న ఆదాయం రెండో నంబర్ ఖాతా ద్వారా తాడేపల్లికి వెళ్లిపోతుంది' అని విమర్శించారు.

## సమస్యలపై సెల్ఫీతో సవాల్

'లోకేష్ పాదయాత్రలో ఆయా ప్రాంతాల్లోని సమస్యలపై సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్నారు. అలాగే కార్యకర్తలు మీ ప్రాంతాల్లో పూర్తికాని పనులను సెల్ఫీలు తీసి సీఎంకు ట్యాగ్ చేయండి' అని చంద్రబాబు సూచించారు. 'ఈసారి అన్ని నియోజకవర్గాల్లో సమర్థ నాయకులకు బాధ్యతలు అప్పగిస్తాం. పార్టీ నిలబెట్టిన వ్యక్తిని గెలిపించడానికి కార్యకర్తలు శ్రమించాల్సిందే. ఓట్లు తెచ్చే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేనతో కలిసి ఉద్యమం

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడి

**ఈనాడు, అమరావతి:** వైకాపా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు జనసేనతో కలిసి ఉద్యమం చేస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడించారు. జనసేన, భాజపా ఎప్పటికీ కలిసే ఉంటూ ఉమ్మడిగా పనిచేస్తాయని తెలిపారు. వైకాపా ప్రభుత్వ ప్రజాదోపిడీ, గూండాయిజం, ఇసుక వ్యవహారం, ఇతర సంఘటనలపై కలిసే పోరాటం చేస్తామన్నారు. విజయవాడలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మా బంధం దృఢంగా ఉన్నందువల్లనే జనసేన నేతలు దిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఇంఛార్జులను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యల గురించి వారి మధ్య చర్చలు జరిగాయి. రాజకీయాల్లో ఇతర పార్టీల నేతలను కలవడంలో తప్పేముంది? జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను కలిసిన తెదేపా అధినేత చంద్రబాబును నేను కూడా రాష్ట్రపతి ఎన్నికల సమయంలో కలిశా. ఇద్దరం మాట్లాడుకున్నాం' అని సోము వీర్రాజు పేర్కొన్నారు.

### బండి సంజయ్ అరెస్టు అక్రమం

తెలంగాణలోని భారాస ప్రభుత్వం తప్పుడు కేసుల్లో ఇరికించి భాజపా తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేసిందని వీర్రాజు పేర్కొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# 2022లో ట్రాఫిక్ జరిమానాలు రూ.7,563 కోట్లు

దిల్లీ: దేశవ్యాప్తంగా 2022లో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిలో 4.73 కోట్ల మందికి చలాన్లు జారీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ ఏడాదిలో మొత్తంగా రూ.7563.60 కోట్లను జరిమానాలుగా విధించినట్లు తెలిపింది. 2021లో 4.21 కోట్ల చలాన్లు జారీ చేయగా.. వీటి మొత్తం విలువ రూ.5318 కోట్లని పేర్కొంది. పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ రాజ్యసభలో ఈ మేరకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చింది. 2022లో రూ.7563 కోట్ల జరిమానాలు విధించినా అందులో రూ.2874 కోట్లే వసూలైనట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. మిగతా రూ.4654 కోట్లు వసూలు కావాల్సి ఉందని తెలిపారు. 15ఏళ్లు, అంతకంటే ఎక్కువ కాలానికి చెందిన 6.11 కోట్ల వాహనాలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయని గడ్కరీ మరో ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

Date : 06/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

# Information Commission tells CRPF to share inquiry report on T.N. officer's death

S. Vijay Kumar
CHENNAI

In a rare order, the Central Information Commission (CIC) has overruled the decision of the Central Reserve Police Force (CRPF) claiming exemption from disclosure of information sought under the Right to Information (RTI) Act, 2005. The panel has directed the Chief Public Information Officer (CPIO) to share details of the Court of Inquiry constituted to investigate the circumstances that led to the death of Assistant Commandant M. Arvind on August 23, 2019.

The case pertains to the death of Arvind (33), from Coimbatore, who served as Assistant Commandant, 40th BN, Anantnag, Kashmir.

The officer allegedly killed himself on the night of August 23, 2019 at his residence. Dismissing reports that the alleged suicide was triggered by poor living conditions, the CRPF had issued a statement that there was no foul play, and initial inquiry had pointed to marital problems.



M. Arvind

Arvind's father, K.S. Mani, wrote to the CRPF authorities seeking certain details of the Court of Inquiry. However, the CPIO replied that security forces such as the CRPF, were exempted from providing information, except details related to allegations of corruption or violation of human rights under Section 24(1) of the RTI Act.

Aggrieved over the response of the CPIO and the first appellate authority, the petitioner moved the CIC for relief. He participated in the hearing along with his daughter Anitha who stated that the matter involved violation of human rights as her brother died under suspicious circumstances.

CRPF counsel Aijaz Rasheed Ganai, who participated in the hearing, contended that the matter was under investigation. He said a copy of the general diary, death certificate of the appellant's son, post-mortem report, and the Court of Inquiry's final order had already been provided to the appellant. However, the complete Court of Inquiry proceeding was not disclosed since it was a restricted document.

Passing orders in the case, the Chief Information Commissioner, Y.K. Sinha said: "In view of the personal loss suffered by the appellant due to the demise of his son, the rights of the next of the kin and the allegations made by him during the hearing, the Commission finds this as a fit case for allowing disclosure of information invoking the proviso to Section 24(1) regarding allegation of violation of human rights."

*Those who require assistance for overcoming suicidal thoughts may contact the Tamil Nadu State Helpline Number 104 or Aasra 022-27546669 or the Vandrevala Foundation 18602662345.*

# సాక్షి

## అసలా? నకిలీనా?

సైబర్ టాక్




సౌజన్య (పేరుమార్చడమైనది) సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటుంది. రాత్రి తను చేసిన పోస్ట్‌కు ఉదయం విపరీతంగా లైక్స్ రావడం, ఫాలోవర్స్ పెరగడం చూసి తెగ సంతోషించింది. ఒకట్రెండు రోజులు సజావుగా సాగినా ఆ తర్వాత నుంచి ప్రచార వస్తువుల గురించి ప్రకటనలు పెరిగాయి. తన చేసిన పోస్టులకు చెడుగా కామెంట్స్ పెడుతున్నారు. దీని వల్ల తన పేరు దెబ్బతింటుందనే ఆందోళన ఆమెను విపరీతమైన టెన్షన్‌కు గురిచేసింది.

సోషల్ మీడియా సొసైటీలో ఫాలోవర్స్, లైక్స్, కామెంట్స్‌ను బట్టి విలువకట్టే రోజులు ఇవి. సినిమా స్టార్స్‌తోపాటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు ఉంటారు. ఈ ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ సేవల గురించే కాదు, వస్తువుల బ్రాండ్‌లతో వినియోగదారులను ఆకట్టుకుంటుంటారు. అయితే, బ్రాండ్ ఎండార్స్‌మెంట్లను నిర్వహించే వ్యాపారాల దృష్టిని ఆకర్షించడానికి స్టార్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఫాలోవర్స్‌ను కొనుగోలు చేస్తుంటారు. ఇది ఒక పోటీలా మారుతుంటుంది. దీనిని గుర్తించిన నకిలీ ఫాలోవర్స్ అధిక సంఖ్యలో పుట్టుకొస్తుంటారు. తమ మోసాలకు కొత్త తెర తీస్తుంటారు. దీనివల్ల ఆదాయ మార్గాలకు గండికొట్టడం, పేరు ప్రతిష్ఠలు దెబ్బతీయడం వంటివి జరుగుతుంటాయి.

### నిజమైన ఫాలోవర్స్‌ను ఎలా పొందాలంటే..

- ఆకర్షణీయమైన కంటెంట్‌ను సృష్టించాలి. మీ కంటెంట్ ప్రేక్షకులకు సమాచారంగా, వినోదాత్మకంగా, చూడటానికి ఆకర్షణీయంగా ఉండాలి. క్వాలిటీ ఫొటోలు, వీడియోలు వాడాలి.
- ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించాలి.
- క్రమం తప్పకుండా పోస్ట్ చేయడం వల్ల మీ ప్రేక్షకులు మీ కంటెంట్‌పై ఆసక్తిని కలిగి ఉంటారు.
- వ్యాఖ్యలు, సందేశాలకు ప్రతిస్పందించడం, అభిప్రాయాలను అడగడం, సంభాషణలను ప్రారంభించడం ద్వారా వీక్షకులతో సన్నిహితంగా ఉండాలి. ఇది ఫాలోవర్స్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుంది.
- పోటీలు, బహుమానాలను ప్రకటించడం వల్ల కొత్త ఫాలోవర్లు పెరుగుతారు. మీ ఫాలోవర్లకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించవచ్చు.
- మీ వెబ్‌సైట్, ఇతర సోషల్ మీడియా అకౌంట్స్‌ను ప్రచారం చేసేలా ఉండాలి. దీనివల్ల చూసేవారి సంఖ్య పెరగడంతోపాటు కొత్త ఫాలోవర్లను ఆకర్షించడానికి సహాయపడుతుంది.

### నకిలీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు...

- ఇతరులను కించపరిచేలా ప్రతికూల కథనాలను, సమీక్షలు రాస్తారు.
- వారి వ్యాపారాన్ని పెంచడానికి మోసపూరిత ఫొటోలను పోస్ట్ చేస్తారు.
- నకిలీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, పెట్టుబడులు పెట్టాలని సిఫార్సు చేస్తూ, అవి తమకు లాభంగా ప్రయోజనం పొందేలా చూస్తారు.

### నకిలీ ఫాలోవర్లు ఏం చేస్తారంటే..

- కృత్రిమంగా ఫాలోవర్లను పెంచే ప్రయత్నంలో సోషల్ మీడియా ఖాతాలను ఫాలో అవడానికి ఆటోమేటెడ్ అకౌంట్స్‌ను రూపొందిస్తారు.
- ఫాలోవర్ కౌంట్, లైక్స్, కామెంట్స్ మళ్లించేందుకు వాస్తవంగా కంటే ఎక్కువ జనాదరణ లేదా ప్రభావవంతమైనదిగా కనిపించేలా చేయడానికి అకౌంట్లు సృష్టించబడతాయి. వీటిని థర్డ్‌పార్టీ ప్రొవైడర్ల నుంచి కొనుగోలు చేయచ్చు. లేదా నకిలీ ఖాతాలను సృష్టించే ప్రక్రియను ఆటోమేట్ చేసే సాఫ్ట్‌వేర్ సాధనాలను ఉపయోగించి సృష్టించవచ్చు.
- నకిలీ ఫాలోవర్లు అనైతికంగా ప్రవర్తిస్తారు. భవిష్యత్తులో మీ బ్రాండ్‌నేమ్‌ని దెబ్బతీస్తారు. వినియోగదారులు నిజమైన వ్యక్తులతో సన్నిహితంగా ఉండేలా ఫేక్ అకౌంట్స్‌ను క్రమం తప్పకుండా తొలగించాలి.

### నకిలీ అకౌంట్స్‌ను గుర్తించవచ్చు..

సోషల్ మీడియా ఫాలోవర్లను గుర్తించడం సవాల్‌గా ఉంటుంది. అయితే, నిజమైన వినియోగదారుల నుండి వీరిని వేరు చేయడంలో సహాయపడే కొన్ని సూచికలు...

- నకిలీ ఖాతాలో ప్రొఫైల్ సమాచారం ఉండదు. ప్రొఫైల్ ఫొటో సరైనది ఉండదు. బయో, లొకేషన్ వంటి అసంపూర్ణమైన లేదా ఖాళీ ప్రొఫైల్ ఉంటుంది.
- వీరి ఖాతాలో అతి సాధారణ కంటెంట్ ఉంటుంది. పోస్ట్‌కు ప్రతిస్పందనగా ఎమోజీలు ఉంటాయి. లేదా సంబంధం లేని వెబ్‌సైట్ లింక్‌లతో స్పామ్ కామెంట్స్ వదిలేయవచ్చు.
- వీరి ఖాతాలకు చాలా తక్కువ మంది ఫాలోవర్లు ఉంటారు. కానీ, వీరు పెద్ద సంఖ్యలో ఇతర ఖాతాలను ఫాలో చేస్తుంటారు.
- ఇతరులతో ఎలాంటి ఇంటరాక్షన్ ఉండదు. కంటెంట్‌ను షేర్ చేయడం లేదా ఇతర యూజర్స్‌కి మెసేజ్‌లు, పోస్ట్‌లు.. అప్‌లోడ్ చేయడం నకిలీ అకౌంట్స్ వారు చేయరు.
- ఫాలోవర్ కౌంట్‌లో ఆకస్మిక పెరుగుదల ఉంటే అనుమానించాలి.

### నకిలీ ఖాతాల గురించి రిపోర్ట్ చేయడానికి...

మీ డేటాను యాక్సెస్ చేయకుండా అకౌంట్‌ను బ్లాక్ చేయవచ్చు.
లేదంటే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు నివేదించవచ్చు.

https://www.facebook.com/help/306643639690823
https://help.twitter.com/en/rules-and-policies/platform-manipulation
https://www.linkedin.com/help/linkedin/answer/a1338436/report-fake-profiles?lang=en
https://help.instagram.com/446663175382270



ఇన్‌పుట్స్: అనిల్ రాచమల్ల,
డిజిటల్ వెల్‌బియింగ్ ఎక్స్‌పర్ట్,
ఎండ్ నౌ ఫౌండేషన్

Date: 06/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 2
Source : https://epaper.sakshi.com/



శుభోదయం